ఏర్పాట్లు ఘణం -ప్రాధాన్యత శూన్యం

నవతెలంగాణ-హనుమకొండ


మొదటిసారిగా రాష్ట్రస్థాయి ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం వరంగల్ లో జరగడం గర్వకారణమే. ప్రభుత్వం కూడా ఏర్పాట్లు ఘనంగా చేసింది. కానీ ఎంతో ప్రతిష్టాత్మంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ చీఫ్ దాస్యం, కుడా చైర్మన్ సుందర్ రాజ్ సమావేశానికి హాజరయ్యారు. కానీ కేవలం 15 నిమిషాలు ఉండి సమావేశంలో ప్రసంగించకుండానే వెళ్లిపోయారు. దీంతో సభ నిర్వాహకులతో పాటు హాజరైన మహిళలు కేయూ విద్యార్థులు తీవ్ర నిరాశకు గురయ్యారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

గురువారం 09 మార్చి 2023

ప్రభుత్వ పథకాలపై కళాప్రదర్శన

నవతెలంగాణ-కన్నాయిగూడెం

కలెక్టర్, డీపీఆరఓ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలకేంద్రం, గుర్రేవుల, రజన్నపేట గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి గోల్కొండ బుచ్చన్న బృందం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఎండ తీవ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, మరియు కళాకారులు గోల్కొండ బుచ్చన్న, రాగుల శంకర్, దారా దేవేందర్, ఎండి రహీమొద్దీన్ ,అద్దూరి శ్రీనివాస్, కనకం రాజేందర్, ఈర్ల సాగర్, రేలా కుమార్, వాంక్డోత్ రమేష్, రామంచ సురేష్, గోల్కొండ నరేష్, కామెర దీపక్, ఉండ్రాతి భాస్కర్, అజ్మీరా శ్రీలత, శాలిని, శోభ పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి విషయంలో మహిళలు నిర్లక్ష్యం చేయొద్దు

- ఎనుగల్లులో 30 పడకల ఆసుపత్రి
- ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, స్కిల్ ఎక్సెలెన్స్ సెంటర్ : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళల్లో క్యాన్సర్ వ్యాధి పెరుగుతుందని, ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మహిళల్లో బ్రెస్ట్, సెర్వికల్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారన్నారు. ప్రతిమ ఫౌండేషన్ వారు తమ స్వగ్రామం ఎనుగల్‌పై వున్న మమకారంతో ఇక్కడ ఏర్పాటు చేసిన ఉచిత మెగా క్యాన్సర్ హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకుంటే ప్రాథమికస్థాయిలోనే వ్యాధిని నివారించవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో వుండేదని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక సీఎం కేసీఆర్ 32 జిల్లాల్లో 32 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అందరికీ వైద్యం అందించాలనే సదుద్దేశంతోనే ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం వుంటేనే ఆరోగ్యం బాగుంటుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. 240 కోట్ల మొక్కలను తెలంగాణకు హరితహారంలో పెట్టి స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నామన్నారు. కరోనాకు కారణమైన చిన్న వైరస్ ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. హెలిక్యాప్టర్‌లో వచ్చేటప్పుడు ఈ ప్రాంతమంతా పచ్చగా కనిపించిందని, కాలువల నిండా



నీరు పారుతూ కనిపిస్తుంటే రాజ్యసభ సభ్యులు రవిచంద్ర ఈ వూరికి కొద్ది దూరంలోనే మా వూరు వుంటుందని, చెరువులు, కాలువల నిండా నీళ్లు కనపడుతుంటూ సంతోషంగా వుందని చెప్పారన్నారు. కేసీఆర్ అంటే కె అంటే కాలువలు, సి అంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు అని, సాగునీరు రైతులకు ఇచ్చి వారికి సీఎం కేసీఆర్ భరోసా నిచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమం నాటి నుండి గత 23 ఏండ్లుగా బోయినపల్లి వినోద్‌కుమార్, బోయినపల్లి శ్రీనివాస్‌రావులు కేసీఆర్‌కు వెన్నంటి వున్నారని, అండగా నిలిచారన్నారు. సొంత తమ్ముళ్ల కంటే ఎక్కువ మద్దతునిచ్చారన్నారు. మా చెల్లి బోయినపల్లి హారిణి బ్రహ్మాండంగా మాట్లాడిందని, దీంతో మున్ముందు మంత్రి దయాకర్‌రావు, బోయినపల్లి వినోద్‌కుమార్, అరూరి రమేష్, ముగ్గురు డేంజర్ జోన్‌లో వున్నట్టేనని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. సీఎంతో చెప్పి మంజూరు చేస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. స్కిల్ ఎక్సెలెన్స్ సెంటర్‌కు భవనాన్ని బోయినపల్లి శ్రీనివాసరావు నిర్మించి ఇస్తామని చెప్పినందునా, ఆ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నడిపేలా చర్యలు తీసుకుంటానన్నారు. మీ ఎమ్మెల్యే గట్టోడని, ఎమ్మెల్యే అరూరి రమేష్‌నుద్దేశించి ప్రస్తావిస్తూ చాలా సేపటి నుండి నా చెవులు కొరుకుతున్నాడని, గడ్డపారతండాకు సాగునీరివ్వడానికి లిఫ్టు అడిగారన్నారు. గీ పేరెవరు పెట్టారు ? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. గడ్డపార తండా ఏంటి..? అంటూ నవ్వారు. చిన్న లిఫ్టు ఏర్పాటు చేసి త్వరలోనే గడ్డపారతండాకు సాగునీరందిస్తామన్నారు. మీ ఎమ్మెల్యేను కాపాడుకోవాలన్నారు.

ఎనుగల్‌ను దత్తత తీసుకోవాలి

: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ఎనుగల్ గ్రామాన్ని మంత్రి కేటీఆర్ దత్తత తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. ఎనుగల్ గ్రామం నాకు అండగా నిలిచిందని, వర్ధన్నపేట నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానన్నారు. ఎనుగల్ గ్రామానికి ఎంత చేసినా తక్కువేనన్నారు. స్వగ్రామం ఎనుగల్‌పై ప్రేమతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ఆయన తమ్ముడు శ్రీనివాస్‌రావు మెగా క్యాన్సర్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని, తద్వారా వ్యాధిని నివారించుకునే అవకాశాలుంటాయన్నారు.

నైపుణ్యకేంద్రం ఏర్పాటు చేయాలి

- బోయినపల్లి వినోద్‌కుమార్



ఎనుగల్ గ్రామంలో నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. 15 ఏండ్ల క్రితం నేను హన్మకొండ ఎంపిగా వున్న సమయంలో బసవతారకం ఆసుపత్రికి రూ.2 లక్షలు చెల్లించి భూపాలపల్లిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా 12 మందికి బ్రెస్ట్, సెర్వికల్ క్యాన్సర్‌ను గుర్తించి కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స చేయగా, 8 మంది బతికారని, 4గురు మాత్రమే చనిపోయారని తెలిపారు. వారంతా ఇప్పటికీ మాతో మాట్లాడుతుంటార న్నారు. మా అమ్మ, మా నాయనమ్మ క్యాన్సర్‌తో మృతిచెందారని, అప్పుడే క్యాన్సర్ ఆసుపత్రి పెట్టాలని నిర్ణయించుకొని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

చదువుకుంటే దేశాభివృద్ధిలో భాగమవుతాం..

-డాక్టర్ హారిణి



చదువుకుంటే ప్రతి మహిళా దేశాభివృద్ధిలో భాగమవుతామని ప్రతిమ ఫౌండేషన్ సభ్యురాలు డాక్టర్ హారిణి తెలిపారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కేవలం 18 శాతం మాత్రమే వుందన్నారు. మహిళలు చదువుకుంటేనే అభివృద్ధి చెందుతామన్నారు. వరంగల్ రూరల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, వరంగల్ ఎంపి దయాకర్, ఎమ్మెల్యే అరూరి రమేష్ తదితరులు మాట్లాడారు.



అన్న రంగాల్ల మహిళలు పురుషులకు

సమానంగా రాణిస్తున్నారు

- వాయుసేన పోరాట విభాగానికి తొలిసారి మహిళా నాయకత్వం
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- భారతదేశ నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర
- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళల అభ్యున్నతి సాధిస్తున్నారని, మహిళా సాధికారత సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. భూపాలపల్లిలోని భాస్కర్‌గడ్డ వద్ద రూ.50లక్షలతో నిర్మించనున్న మహిళా సమైక్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో స్త్రీ-శిశు సంక్షేమశాఖ అధికారి సామ్యూల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివద్ధికి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత వహిస్తూ వివిధ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న 120 అంగన్వాడి కేంద్రాలను గతేడాదిగా రూ.5కోట్లతో ఆధునికరించామని, సామ్‌వామ్ సమస్యను సైతం 50శాతం పైగా తగ్గించాలని తెలిపారు. జిల్లాలో గర్భిణీ స్త్రీల పోషకలోప సమస్య నివారణకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు పెండింగ్ ఉన్న రూ.57.49 లక్షల వడ్డీ రాయితీ సొమ్ము విడుదల చేస్తున్నామని తెలిపారు. దేశంలో మొట్ట మొదటిసారిగా వాయుసేన పోరాట విభాగానికి శాలిజా ధామీ అనే మహిళ నాయకత్వం వహిస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి సాధిస్తున్నారని దానికి ఇది ఒక నిదర్శనం అని వివరించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... మహిళా దినోత్సవం ఈ ఒక్క రోజు కాదు ప్రతి రోజూ మహిళ దినోత్సవం గా జరుపుకోవాలని అన్నారు. ఆడవారు జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం చేస్తున్నారన్నారు. భారతదేశ నిర్మాణంలో సైతం మహిళలు కీలక పాత్ర పోషించారని, దేశం ప్రధానమంత్రిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఎన్నో గొప్ప సంఘ సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ప్రస్తుతం సైతం దేశంలో ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్, మన రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి గిరిజన మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా సత్యవతి రాథోడ్ అత్యున్నతమైన సేవలు అందిస్తున్నారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మగ ఆడ పిల్లలు ఇద్దరి పై తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత విద్యారంగం బలోపేతం చేశామన్నారు. మహిళలకోసం అనేక సంక్షేమశాఖ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సం, 2018-19, 2019-20 కి గాను జిల్లాలో 2826 సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.57.49లక్షలు సంఘం ఖాతాలో జమ చేస్తామన్నారు. అనంతరం జిల్లాలో పని చేస్తున్న మహిళ అధికారులను, సిబ్బందిని శాలువా, మెమొంటో, సర్టిఫికెట్లు ప్రధానం చేసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత , అడిషనల్ కలెక్టర్ దివాకర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ ఛైర్పర్సన్ సేగ్గెం వెంకట రాణీ సిద్ధూ, డిపిఓ ఆశలత, జిల్లా యువజన క్రీడల అధికారి బుర్ర సునీత, డీఆర్‌డీఓ పురుషోత్తం, సీపీఓ అవంతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి, ఆయా మండలాల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా కౌన్సిలర్లు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య మేళాను వనియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల ఆరోగ్యం కోసం 'ఆరోగ్య మహిళ క్లినిక్ ఇంటింటికి సౌభాగ్యం' అనే నినాదంతో ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంపులను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం ఏటూర్ నాగారం మండలంలోని ఆకులవారి ఘనపురం ఉపకేంద్రం-3లో అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇలా త్రిపాటి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య పాల్గొని మాట్లాడుతూ... పీహెచ్‌సీలోని క్లినిక్ సేవలను మహిళలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ఐటీడీఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు . రెఫరల్ కేసులు ఉంటే ఈ-హెల్ప్ డెస్క్‌కు పంపించాలని కోరారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఇక్కడ అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ అప్పయ్య, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పి కోఆప్షన్ ఓలియాబి, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, స్టేట్ ఆరోగ్య మహిళ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్వి, వైద్యాధికారులు వెంకటేశ్వరరావు, సుమలత పాల్గొన్నారు.



ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారె

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలితశివజ్యోతి

నవతెలంగాణ - ములుగు

సమాజంలో ప్రతి రంగంలో మహిళలు పురుషులకు సమానంగా రానిస్తున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలిత శివజ్యోతి తెలిపారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ సూచనల మేరకు బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా కోర్టు లో ఘనంగా నిర్వహించారు. లలితా శివ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ మన ప్రగతికి మూలమని గుర్తించుకోవాలన్నారు. మహిళల కోసం ఎన్నో రకమైన చట్టాలు ఉన్నాయనీ, ప్రతి చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆత్మగౌరవంతో స్వశక్తితో ఆర్థిక అవసరాలను నిర్మించుకోగలిగి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. స్త్రీలు చదువుకోవడం వల్ల కుటుంబాన్ని పిల్లల్ని కూడా కాపాడుకోగలరని అన్నారు. మహిళలు అక్షరాస్యులు అయితే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జ్ డి రామమోహన్ రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జై సౌఖ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బాలుగు చంద్రయ్య, న్యాయవాదులు వై నర్సి రెడ్డి, మేకల మహేందర్, ఆర్ బిక్షపతి, కన్నోజు సునీల్‌కుమార్, కే రవీందర్ , ప్రతాప్, మానస, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో జెడ్పీటీసీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చిట్యాల



రేగొండ మండలంలోని కోడవటంచలో ఎంతో వైభవంగా కన్నుల పండుగగా కోలాహలంగా జరిగే కోడవటంచ జాతర బ్రహ్మోత్సవాల్లో బుధవారం జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవలో ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తో కలిసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ నాయకులు పాంద్రాల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేకవిధానాలు తిప్పి కొట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో పార్టీ నాయకులు వి రాజయ్య, పోలం రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్లీనరీ సమావేశంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు తో కలిసి వెంకటేష్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులు, కార్మికులు అన్ని రంగాల ప్రజలపై దాడిని ప్రారంభించిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పెద్ద నోట్లు రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులన్నిటిని బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పుతున్నారన్నారు. ప్రజలకు కావాల్సిన నిత్యవసరాల ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ప్రజల పట్ల అనైక్యతను సష్టిస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేసేందుకు ఈనెల 18న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్ర సందర్భంగా నిర్వహిస్తున్న భారీ



బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఆర్థిక సహకారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. పోడు పట్టాలు ఇచ్చేందుకు 2005 అట హక్కుల చట్టాన్ని అమలు చేయాలన్నారు. అసంఘటిత రంగం కార్మికులకు పీఎఫ్, ఈఎఫ్ఐ చట్టబద్ధత సౌకర్యం కల్పించాలని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్పిసి వేతనాలు అమలు చేయాలని అన్నారు. సింగరేణి జెన్ కో ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి బొగ్గు శుద్ధి కర్మాగార పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ నుండి భూపాలపల్లి వరకు రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భవనాలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు. జిల్లాలో లేబర్ ఆఫీసు రిజిస్ట్రేషన్ ఆఫీసును ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో బీఈడీ ,ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు. మేడిగడ్డ అన్నారం సింగరేణి జెన్కోల కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. గడ్డిగానిపల్లి దుబ్బపల్లి, కాపురం గ్రామాలకు ఆర్ఆర్ ప్యాకేజీ కింద నష్టపరిహారం ఇచ్చి పునర్నివాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వద్ధాప్య ,వికలాంగుల వితంతు పెన్షన్లు మంజూరు చేయాలని, కనీస వేతనాల జీవో సవరించి ప్రతి ఒక్కరికి కనీస వేతనం రూ.21000 ఇవ్వాలన్నారు. మహిళలకు బాలికలపై జరుగుతున్న అత్యాచారను అరికట్టాలన్నారు .ఇంటి పన్ను ఆర్టిసి విద్యుత్ ఛార్జీల పెంపు విరమించుకోవాలని అన్నారు. అనంతరం పలు తీర్మానాలను ప్రవేశపెడుతూ ప్రభుత్వ అమలు చేసే వరకు భవిష్యత్తు లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దామెర కిరణ్ ,చెన్నూరి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్, ప్రీతి, వినయ్, శ్రీకాంత్ ,సకినాల మల్లయ్య, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు, బదిలీలషెడ్యూల్‌ను పునర్ ప్రారంభించాలి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ

వాయిదా పడిన ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను ప్రభుత్వం జోక్యం చేసుకొని పునర్ ప్రారంభించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విద్యాభివద్ధికి, సమస్యల పరిష్కారానికి యుటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ శాసనమండలి



ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జనగామ మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. చౌడారం మోడల్ స్కూల్, మరిగడి జడ్పిహెచ్ఎస్, ఎర్రగొల్లపాడు, గానుగుపహడ్, వడ్లకొండ, నర్మెట మండలంలోని హన్మంతపూర్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. అన్ని పాఠశాలల్లో పండిత వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించి తక్షణమే పదోన్నతులు కల్పించాలని కోరారు. శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పాపన్న గారి మాణిక్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల ప్రధాన కార్యదర్శి గుడుగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జన సంద్రహంగా లక్ష్మీనరసింహస్వామి జాతర

- ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచిన ప్రభ బండ్లు
- మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-రేగొండ

సుప్రసిద్ధ కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రెండవ రోజు జాతర పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి. ప్రజల కోలాహలంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఉదయం ఆలయ పూజారులు నిత్య విధితో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో స్వామివారిని దర్శించుకునేందుకు ప్రజలు బారులు తీరారు. జోగయ్య పల్లి కనుకుంట్ల వంశస్తులైన కనుకుంట్ల విజేందర్, కనుకుంట్ల దేవేందర్ ఇంటి నుంచి స్వామివారిని గజవాహనంపై అలంకరించి ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. లింగాల గ్రామం నుండి గ్రామస్తులు ప్రత్యేకంగా అలంకరించిన గజవాహనంపై అమ్మవారిని తీసుకువచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో ఎంపీడీవో సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేపట్టారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి హిమాబిందు ఆధ్వర్యంలో జాతరలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి, ఈవో బిల్లా



శ్రీనివాస్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించారు. స్థానిక సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, ఆలయ ధర్మకర్తలు జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాల కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల సీఐ పులి వెంకట్ ఆధ్వర్యంలో రేగొండ, చిట్యాల, టేకుమట్ల, గణపురం ఎస్ఐలు శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ ప్రసాద్, చల్ల రాజు, అభినవ్ లో పోలీస్ సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు. కాగా జోగయ్యపల్లి కనుకుంట్ల వంశస్థుల నుండి గజవాహనం పై ఊరేగింపుగా వస్తున్న స్వామి వారిని కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. భూపాలపల్లి ఏఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీ రాములు, కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

జాతరలో ఏరులై పారిన మద్యం

కొడవటంచ జాతరలో మద్యం ఏరులై పారింది. లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆలయం చుట్టూ కిరాణం షాపుల్లో మద్యం అమ్మకాలు మూడు బీర్లు కోటర్లుగా కొనసాగింది. మద్యాన్ని అధిక ధరలకు మద్యం బాబులకు అంటగట్టి వ్యాపారులు నిలువు దోపిడీ చేశారని పలువురు ఆరోపించారు. ఆలయం చుట్టూ 100 మీటర్ల దూరంలోనే మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే లేడు. ఆ షాపుల ముందు వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొందరు వ్యాపారులైతే ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ మద్యం ప్రియులను బెదిరిస్తున్నారని ఆరోపణలొస్తున్నాయి ఆలయం చుట్టుపక్కనే మద్యం అమ్మడం వల్ల మద్యం సేవించిన కొంతమంది మహిళా సందర్శకులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. జోరుగా బెల్టు షాపుల్లో మద్యం దందా నడుస్తున్నప్పటికీ ఎక్సైజ్‌శాఖ నిమ్మకు నీరెత్తినట్టు ఉండడంతో అధికారులపై పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ముడుపులు తీసుకుని జాతరలో కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోని బెల్ట్ షాప్ వ్యాపారులను అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.



గుడిసెవాసుల ఆధ్వర్యంలో...

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పస్రా గ్రామ గుడిసె వాసుల ప్రాంతంలో ఐద్వా ఆధ్వర్యంలో కందుల రాజేశ్వరి అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి హాజరై మాట్లాడారు. మహిళల్లో మరింత రాజకీయ చైతన్యం రావాలని హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళలకు కేటాయించబడిన 33శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలన్నారు. గృహహింస వరకట్న వేధింపులు లైంగిక వేధింపులు ఆరోగ్య సమస్యల విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని అన్నారు. దీని కారణంగా నూటికి 50శాతం మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో రక్తహీనత తదితర ఆరోగ్య సమస్యలతో మృత్యువాత పడుతున్నారని అన్నారు. దిశా వంటి చట్టాలను మరింత కట్టుదిట్టంగా అమలు పరచాలని అన్నారు. ప్రీతి వంటి మెడికల్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు రావాలని ఎదిరించి నిలవాలని చావు సమస్యకు పరిష్కారం కాదని అన్నారు. రాజకీయ రంగంలో మంత్రి వర్గంలో న్యాయ రంగంలో మహిళలకు కేటాయించిన సీట్లను భర్తీ చేయడంతో పాటు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. మహిళలు హక్కుల కోసం చట్టాల అమలు కోసం నిరంతర పోరాటం చేయాలని అన్నారు. ఇందుకు ఐద్వా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మంచాల కవిత, మండల కార్యదర్శి జిమ్మ జ్యోతి, షీలా, పాయం శారద, సరిత, కారం రజిత, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు సరోజన, పద్మ పశుసంవర్ధక శాఖ సంఘ సహాయకులు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆకలి గురించి తెలిసిన వారికే ... : కిరణ్

నవ తెలంగాణ -కాటారం


ఆకలి గురించి తెలిసిన వారికి అన్నం విలువ తెలుస్తుందని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పించిన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, రఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తిరుమల నాథుని బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ- స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలో శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మహా పూర్ణాహుతి, చక్ర స్నానంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. వేడుకల్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కలకోట రంగాచార్యులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కలకోట రామానుజ చార్యులు, శేషా చార్యులు జరిపించారు. గన్ను వెంకట నారాయణ జ్ఞాపకార్థం యాగశాల నిర్మాణ దాత గన్ను శ్రీనివాస్, సునీత దంపతులు, నిఖిత, రితిక, కుంభం నరేందర్, మహంకాళి రవీందర్, కొలిపాక సతీష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తెల్లాకుల రామక్రిష్ణ, సోమశేఖర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

జయశంకర్-భూపలపల్లి, ములుగు, జనగామ

గురువారం 09 మార్చి 2023



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో బుధవారం జాతీయ రహదారిపై జరిగింది. హైద్రాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న ఏపీ 09బీఈ 4862నంబర్ గల ఇన్నోవా కారు అదుపు తప్పి, ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొట్టగా, రఘునాథ పల్లి మండల కేంద్రానికి చెందిన బిర్రు సందీప్ కు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఎస్సై వినయ్ కుమార్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో నిరుపేద ప్రజలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కాటాపూర్‌లో అసలే ఇండ్లు లేని నిరుపేదల ఇండ్ల స్థలాల సదస్సు మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కాటాపూర్ గతంలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం ఆరున్నర ఎకరాలు భూమి కొనుగోలు చేసిందని, సుమారు రెండు ఎకరాలలో డబుల్ బెడ్ రూములు ఇండ్లు నిర్మించారని, ఇంకా నాలుగు ఎకరాలు ఇంటి స్థలాల భూమి ఖాళీగా ఉన్నదని అన్నారు. దీనిని కొంత మంది ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండస్థలాలు ఇచ్చి, ఇండ్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామ సభ నిర్వహించి అర్హులైన పేదలను గుర్తించి జీవో 58 ప్రకారం ఇండ్ల స్థలాలు ఇచ్చి, వాటికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, ప్రభుత్వ స్థలంలో పేదలను సమీకరించి గుడిసెలు నిర్మిస్తామని హెచ్చరించారు. సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల విషయంలో గతంలో స్థానిక తహసిల్దార్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం ఇండ్ల స్థలాల పోరాట కమిటీని అన్ని కులాల నుండి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దుగ్గి చిరంజీవి, తాపీ మేస్త్రీల సంఘం(సీఐటీయూ) మండల నాయకులు చిట్టినేని శ్రీనివాస్, నాయకులు బొప్పారపు బాబురావు, అటికే మల్లికార్జున్, పోలే బోయిన రమేష్, రోమన్, గట్టు మల్లయ్య, కాటా నరసింహారావు, మైహిపతి గోపాల్, నరేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీని రాజకీయంగా బొంద పెట్టాలి'

నవతెలంగాణ- కాటారం

ఎస్సీ వర్గీకరణను విస్మరించిన బీజేపీని రాజకీయంగా బొంద పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బట్టు విజయ్‌కుమార్ అన్నారు. అంబటిపల్లిలో ప్రారంభమైన సంగ్రామ పాదయాత్ర మూడవరోజు బుధవారం కాటారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు 28 ఏళ్లుగా మద్దతు తెలిపిన బీజేపీ ప్రస్తుతం దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉండి కూడా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం లేదని అన్నారు. 2014 ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రచారానికి విచ్చేసిన మోడీ తమతో చర్చలు జరిపి వర్గీకరణ హామీ ఇచ్చారన్నారు. ప్రధానమంత్రి పదవి చేపట్టిన తర్వాత ఎస్సీ వర్గీకరణ గురించి కనీసం స్పందించడం లేదని అన్నారు. ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌ను వేలాది మందితో దిగ్బంధం చేస్తామని తెలిపారు. అందరూ పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు మరపాక లచ్చయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి, కాటారం మండల కన్వీనర్ చంద్రగిరి అశోక్, మంతెన రాకేష్, చిరంజీవి, శ్రీనివాస్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు

రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : బీఎస్పీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన రెండవ తరగతి విద్యార్థి అల్లం రిశాంత్ మృతికి బాధ్యులైన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని బీఎస్పీ ములుగు జిల్లా ఇన్చార్జి బోట్ల కార్తిక్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రశాంత్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఉపాధ్యాయుని నిర్లక్ష్యం వల్లే రిశాంత్ మృతిచెందాడని, రీ శాంత్ తల్లిదండ్రులను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముఖేష్, మండల అధ్యక్షులు అజయ్, రాజు, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబుపేట గ్రామంలో రైతులు వ్యవసాయ పొలానికి వెళ్లే దారి అధ్వానంగా తయారైంది. రైతులు పంట పొలాలకు పోయే దారి పూర్తిగా దెబ్బతిని గుంతలుగా మారడంతో కాలినడకన కూడా పోయే పరిస్థితి లేదు. బుధవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు స్పందించిన శ్రమ దానం చేశారు. గ్రామంలోని ట్రాక్టర్ల ఓనర్ల సహాయంతో ట్రాక్టర్లతో మొరం పోయించి తాత్కాలిక మరమ్మతులు చేశారు. గ్రామాల్లోని రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి రోడ్లు ఏర్పాటు చేసేలా ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తున్న సీఎం కేసీఆర్

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొల్లేపల్లి క్రిష్ణ

నవతెలంగాణ -స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రత్యేక హక్కుల సాధనలో కాంగ్రెస్ భౌగోళిక రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తే, 4 కోట్ల తెలంగాణ ప్రజలకు దక్కాల్సిన ప్రయోజనాలను కేసీఆర్ కుటుంబీకులే అనుభవిస్తూ రాష్ట్రాన్ని అటగతి పాల్జేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లేపల్లి క్రిష్ణ విమర్శించారు. బుధవారం చిల్పూర్ మండల కేంద్రంలో ఆపార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఇద్దరూ ఉపముఖ్యమంత్రులుగా వ్యవహరించినా, నియోజక వర్గం ఇంకా అభివృద్ధి, సంక్షేమంలో వెనుకబడి ఉందని ఆరోపించారు. ఏఐసీసీ పిలుపులో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య సూచనతో పార్టీ శ్రేణులు కరీంనగర్ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సాదం గట్టయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేతి జయపాల్ రెడ్డి, దేవి తిరుపతి రెడ్డి, నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంతెన లవకుమార్, ఉపాధ్యక్షుడు వంగాల బాస్కర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ బాలరాజు, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



సేవా సంస్థలకు అండగా నిలవాలి

- సన్‌రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు

నవతెలంగాణ - ములుగు

అంధత్వం శాపంగా మారకుండా వారికి అండగా నిలుస్తున్న సేవా సంస్థలకు అండగా నిలవాలని సన్ రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హార్ట్ బీట్ ఫౌండేషన్ ఫర్ విసువల్లి ఇంపెయిరెడ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలకు గాను అందుల సంక్షేమం కోసం సేకరించిన విరాళాల మొత్తం 7700 రూపాయల ను ఫౌండేషన్ సభ్యులు రాకేశ్ శర్మకు పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక , మానసిక వికలాంగులకు ప్రతి మనిషి తోచినంత సహాయం చేయాలని, విద్యార్థులు సేవా గుణాలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విరాళాలు సేకరించిన ప్రతి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బల్గూరి జనార్ధన్ ,ఉపాధ్యాయ బందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్యంతో ఇంటింటా సౌభాగ్యం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళల ఆరోగ్యంతో ఇంటింటా సౌభాగ్యం ఉంటుందని, కుటుంబ సంక్షేమం సమాజ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే మహిళలు ఆరోగ్యానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆరోగ్య మహిళా కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరాణి సిద్దూతో కలిసి కలెక్టర్ ప్రారంభించ మాట్లాడారు. మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మన జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూపాలపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరంలో రెండు ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. జిల్లాలో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేస్తూ కార్యక్రమాల నిర్వహిస్తుందని అన్నారు. ఆయుష్ ఆసుపత్రి, వైద్య కళాశాల ,2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ నిర్మాణ పనులకు ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందని అన్నారు. పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. జిల్లాలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ కింద గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్య మహిళ కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. జిల్లాలో రొమ్ము క్యాన్సర్ ధృవీకరణ యంత్రాన్ని ప్రభుత్వం కేటాయించిందని, మార్చి 10 నుంచి అందుబాటులోకి తీసుకొచ్చి ప్రతి రోజూ 30 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి వద్ధాప్యం వరకు ఆడవారి ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తూ అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఘనమైన చరిత్ర కల్గిన కాకతీయుల సింహాసనంపై రాణి రుద్రమదేవి అనేక సంవత్సరాలు పరిపాలించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రాణిసిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, కౌన్సిలర్లు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య పరిరక్షణే సీఎం కేసీఆర్ లక్ష్యం

- మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే టి రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణే సీఎం కేసీఆర్ లక్ష్యమని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్‌ఘనుపూర్, ఇప్పగూడెం ఆరోగ్యకేంద్రాలలో ఆరోగ్య మహిళ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించి చికిత్స అందించనున్నట్టు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను అందిస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్ ఇప్పుడు ఆరోగ్య మహిళ కార్యక్రమంతో మహిళల పక్షపాతిగా నిలిచారన్నారు. అంగన్వాడీ సెంటర్ల ద్వారా పోషకాహారాన్ని అందించడం కోసం ఆరోగ్యలక్ష్మి పథకాన్ని కూడా ఇప్పటికే అమలు చేస్తుందని తెలిపారు. నియోజక వర్గంలో మొత్తంగా 5597 సంఘాలు 67164మంది సభ్యులు ఉండగా, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం డీఆర్డిఓ సెర్ప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం తెగువ కలవారు మహిళలని అన్నారు. ఏ రంగంలో చూసిన మగవారికి సమానంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆప్యాయత అనురాగంతో మహిళల ఆశీర్వాద బలంతో అభివద్ధి, సంక్షేమంలో నాల్గవ స్థానంలో నిలిచానని, ఎప్పుడు ఎన్నికలోస్తయో తెల్వదని, తనను మరింత ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మహిళా ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను, మహిళా సంఘాల ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ క్రిష్ణవేణి, ఎంపీపీలు కందుల రేఖ, బొమ్మిశెట్టి సరితా బాలరాజు, తహశీల్దార్లు విమల, పూల్ సింగ్, ఎంపిటిసి గండి విజయలక్ష్మి, వైద్య, ఐకెపి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైసమ్మ గుడి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు నల్లెల శంకర్ అతని ద్విచక్ర వాహనంపై చెల్పూరు నుంచి భూపాలపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో మైసమ్మగుడి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోగా తలకు గాయమైంది. స్థానికులు, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి గమనించి అతన్ని చికిత్స నిమిత్తం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.



రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బుచ్చంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి బండ్ల గురుమూర్తి బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. హెూళీ పండగకు ఇంటికి వెళ్లిన గురుమూర్తి మంగళవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు బుచ్చంపేటకు వస్తున్న క్రమంలో తాడ్వాయి చిన్నబోయినపల్లి మధ్యలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు గుర్తించి గురుమూర్తిని ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా బుధవారం మృతిచెందాడు. గురుమూర్తిది మండలంలోని నమ్మగూడెం గ్రమపంచాయతీ పరిధి చింతకుంట కాగా బార్య పుష్పనీల తాడ్వాయి కేజీబీవీలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తుంది. దీంతో తాడ్వాయిలోనే నివాసం ఉంటూ అప్ అండ్ డౌన్ ప్రయాణం చేస్తున్నాడు. గురుమూర్తికి భార్య ఇద్దరు అమ్మాయిలున్నారు. గురుమూర్తి హఠాన్మరణంతో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

వందశాతం మొక్కలు కాపాడాలి

- డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్



నవతెలంగాణ-గణపురం

నూరు శాతం చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బుర్రకథగూడెం గ్రామంలో రోడ్డుపై నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం నర్సరీని పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారంలో భాగంగా నాటిన మొక్కలు 100శాతం బతికేలా చూడాలన్నారు. ప్రతి చెట్టుకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలన్నారు. నర్సరీలో నూరు శాతం చెట్లు బతికే విధంగా చూడాలన్నారు. చనిపోయిన మొక్క స్థానంలో మరో మొక్కను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ లేకుండా పోతోంది : ఎంపీపీ



నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళకు రక్షణ లేకుండా పోతోందని ఎంపీపీ రాణి బాయ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రామాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విశ్రాంతి ఉద్యోగులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిత్యం ఏదో ఒక సంఘటన మహిళలపై జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి కాలంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పిల్లలను చూసుకునే బాధ్యత లేకుండా పోయిందని అన్నారు. అనంతరం జెడ్పీటీసీ గుడాల అరుణ, వైస్ ఎంపీపీ బందం పుష్పలత, ఎంపీటీసీలు మడక తిరుమల, రేవెల్లి మమత బీసుల జయశ్రీ, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత, ఇతర మహిళలను విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు అడప రాజయ్య, సిరిపురం రాజేశ్వరరావు, అంకమ్మ అంకయ్య, వెంకటి పాల్గొన్నారు

నేషనల్ సేఫ్టీ అవార్డుకు ఏఎమ్మార్ ఎంపిక



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం బ్లాక్-1 ఓసీపీ కోల్ మైన్ ఏఎమ్మార్ ప్రాజెక్టు ప్రయివేటు సంస్థ 2021 సంవత్సరానికి గాను నేషనల్ సేఫ్టీ అవార్డుకు ఎంపికైనట్లు ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చెంద్రమొగిలి, మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి తెలిపారు. బుధవారం కోల్ మైనింగ్ కార్మికులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రాజెక్టు అభివృద్దే లక్ష్యంగా, కార్మికుల సంక్షేమం కోసం మైన్‌లో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా కృషి చేసినందుకు కార్మికులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. 700 ఓపెన్ కాస్ట్ కోల్ మైనింగ్ గనుల్లో ఏఎమ్మార్‌కు అవార్డు దక్కడం, ఐదేళ్ల కాలంలో జీరో ప్రమాదాల కారణంగా కోల్ మైనింగ్ జాతీయ సేఫ్టీ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రాజెక్టు సీఎండీ మహేశ్వర్‌రెడ్డి, మైన్ లో పనిచేస్తున్న సీనియర్ జనరల్ మేనేజర్ చంద్ర మొగిలి, మైన్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తితోపాటు అధికారులు, కార్మికులను అభినందించారు.



గొత్తికోయగూడెంల కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు పలిమెల మండలం కేంద్రంలోని గొత్తికోయగూడెంలో బుధవారం ఎస్ఐ అరుణ్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గూడెంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం గిరిజనులతో మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట రీత్యా చర్యలు తప్పవన్నారు. పిల్లలను పాఠశాలకు పంపి ఉన్నత విద్యను అందించాలని సూచించారు. పలిమెల స్టేషన్ లోని కానిస్టేబుల్ అశోక్ తండ్రి పుట్టినరోజు సందర్భంగా గొత్తికోయ గూడెం లో నివసిస్తున్న 16 గిరిజన కుటుంబాలకు 9 రకాల నిత్యవసర సరుకులు అందించారు. ఎస్సైవెంట సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

మహాదేవపూర్‌లో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-మహాదేవపూర్

బెతెస్ద గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహాదేవపూర్‌లో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేయగా స్థానిక ఎస్సై రాజ్‌కుమార్ హాజరై చలివేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయ్, సర్పంచ్ శ్రీపతి బాపు, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్ , కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమతమనోహర్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న హమాలీ మేస్త్రి నల్లబూగా ధర్మయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యల సత్యం, మహాదేవపూర్ మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు చేకూర్తి చందు పాస్టర్, స్థానిక సంఘ కాపురులు హదస్సా -మోజెస్ గార్లు మరియు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.



మహిళలు వ్యాపారంలో రాణించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో మహిళా సంఘాల ద్వారా ఉమ్మడి వ్యాపారాలు ఎక్కువ యూనిట్లను పెంచి వ్యాపారంలో మహిళలు రాణించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతితో కలసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ రెండు వందల కోట్ల రుణాలు సీఐఎఫ్, స్త్రీ నిధి ద్వారా అందించిందన్నారు. మహిళలకు శ్రమ ఒత్తిడి ఎక్కువ ఉంటుందని అందుకు జిల్లాలో ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఆరోగ్యమేళా ద్వారా స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంకటాపురం మండలంలో ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఏటూరు నాగరం మండలం రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ... సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామైక్య సంఘాలకు ప్రతిభ పురస్కారాలు అందించారు. అనంతరం గట్టమ్మ గ్రామైక సంఘానికి బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ రాయితీ రూ.53 లక్షల 32 వేల చెక్కు అందజేశారు. పావలా వడ్డీ రుణాలు కు సంబంధించిన రుణపత్రాలను మహిళలకు అందించారు. అంతకు ముందు కలెక్టర్ ఆవరణలో రామప్ప చీరల స్టాల్స్, సెల్ఫ్ పాలెంపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌ను ప్రారంభించారు. సమ్మక్క సారక్క చల్వాయి గ్రామయిక సంఘం వారు తయారు చేసిన శానిటరీ ప్యాడ్స్ స్టాల్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రాయిని గూడెం సాయిబాబా గ్రామైక్య సంఘం వారు తయారు చేసిన జూట్ బ్యాగ్ స్టాల్‌ను ప్రారంభించి వాటి వివరాలు తెలుసుకున్నారు. శ్రీరామ వివి కమలాపురం వారు తయారు చేసిన పచ్చళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగ పద్మజ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, జెడ్పీటీసీ సకినాల భవాని, డీపీఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి : జెడ్పీచైర్మెన్

నవతెలంగాణ-మల్హార్‌రావు

విద్యార్థులు ఇష్టంతో చదువువుతూ తలిదండ్రులు ఆశయాలను, నమ్మకాన్ని నెరవేర్చాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ సూచించారు. మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్స్‌పాల్ దేవరాజ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు. జెడ్పి చైర్మన్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఈ వయస్సులోనే చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థుల ఆకలిని తీర్చడానికే తన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అనంతరం సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వర్‌రావు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్తయ్య, పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, ఎంపీటీసీ రావుల కల్పనమొగిలి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



నర్సరీలను ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం, బ్రాహ్మణ పెల్లి గ్రామపంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీలను ఎంపీడీవో ఎం శంకర్ నాయక్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో సుమారు 30శాతం విత్తనాలు మొలకెత్తలేదని, వెంటనే బ్యాగులను డిబ్లింగ్ చేసి తిరిగి మార్కెట్‌లో లభ్యమయ్యే విత్తనాలను కొనుగోలు చేసి మరల విత్తాలని సూచించారు. 100శాతం మొక్కలు పెంచి వర్షాకాలం ప్రారంభం హరితహారం కార్యక్రమం నాటికి అందించాలన్నారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రతిరోజు వనసేవకులతో నీరు పట్టించాలన్నారు. వారి వెంట ఈజీఎస్ ఏపీవో రమేష్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్ , పంచాయతీ కార్యదర్శులు రజినీకాంత్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే గండ్ర దంపతులను కలిసిన జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జాగృతి జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన మాడ హరీష్ రెడ్డి బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలను వేరువేరుగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట జాగృతి నాయకులు అభిలాష్ రెడ్డి, సందీప్‌గౌడ్, ప్రశాంత్, రాజ్ కుమార్, సాయికుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

10 న దివ్యాంగుల బస్‌పాస్ మేళా

నవతెలంగాణ-వేలేరు

ఈ నెల 10న మండల కేంద్రం వేలేరు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు, దివ్యాంగులు మేళాకు హాజరై బస్‌పాస్ పొందాలని ఆర్టీసీ హన్మకొండ డిపో మేనేజర్ బాబునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ వేలేరు మండలంలోని అన్నిగ్రామాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అంధులకు, మూగ, చెవిటి వారికి 100 శాతం, శారీరక వికలాంగులు 40 శాతం పై వారు సదరం ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డ్, ఫోటోతో సంప్రదించగలరు. మరిన్ని వివరాలకు 9849944523 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

రేపు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ఈనెల10న వరంగల్ ములుగు రోడ్డు ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్ నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు.హనుమకొండ ములుగు రోడ్డు మారుతి సుజికి షో రూమ్ నందు గల కంపెనీ లో 15 ఉద్యోగాల కు జాబ్ మేళా నిర్వహిస్తామని 18 నుంచి 35 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని, టెలికాలర్స్,ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, డ్రైవర్,ఉద్యోగాలు హనుమకొండ భూపాలపల్లిలో ఉన్నాయన్నారు. ఇంటర్, డిగ్రీ, డ్రైవర్‌కు బ్యాడ్జీ లైసెన్స్ ఉండాలని, రూ.8వేలు నుంచి రూ.10వేలు, ఇన్సెంటివ్స్ వుంటుందన్నారు. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతలు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రముఖ్య మంత్రి కేసీఆర్ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతూ, వారి జీవనోపాధి కోసం సబ్సిడీపై ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకొడపాక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఇటీవల నిర్వహించగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పవచం అందించి శాలువాతో సత్కరించారు. చైర్మన్ గండి రాజమౌళి, ఉపాధ్యక్షుడు ఐరబోయిన రాజు, కార్యదర్శి మోర్ నరేష్‌లతోపాటు డైరెక్టర్లను గండ్ర దంపతులు శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలకు ముందుకు సాగుతుందన్నారు. మత్స్య సొసైటీ బలోపేతానికి పాలకవర్గసభ్యులు, సంఘ సభ్యులతో కలిసికట్టుగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి నందం, కొప్పుల, గోవిందాపూర్ సర్పంచ్‌లు గోలి మాధురి మహేందర్‌రెడ్డి, బైరి శ్రీనివాస్, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్, మాజీ సర్పంచ్‌లు తోట కుమారస్వామి, గుర్రం రవీందర్, నర్రా కుమారస్వామి పాల్గొన్నారు.

బండా ప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్‌లు

అభివృద్ధి పనులకు రూ.10 లక్షలు మంజూరు



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌ను బుధవారం తన క్యాంపుకార్యాలయంలో దేశాయిపేట ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ తన నిధుల నుండి సంఘం అభివృద్ధి పనులకు రూ.5లక్షలు, పెద్దమ్మ తల్లి దేవాలయానికి రూ.5లక్షలు మొత్తం 10 లక్షలు మంజూరు చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు బండా ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బయ్య స్వామి, పులి రజినీకాంత్, దేశాయిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు విప్ప సుధాకర్, ఉపాధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి శ్రీనివాస్, ప్రతినిధులుసుధాకర్, రాకేష్, నవీన్, అనిల్, రవి, కిషన్, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మైనార్టీలకు అవమానం

పీసీసీ కార్యదర్శి మహ్మద్ అయూబ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రపంచ మహిళా దినోత్సవ సంద ర్భంగా బుధవారం వరంగల్ నగరంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ లకు అవమానం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు, పీసీసీ కార్యదర్శి మహ్మద్ అయూబ్ అన్నారు. బుధవారం వరంగల్ తూర్పులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయుబ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన అధికార కార్యక్రమానికి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వానా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్‌ల పేర్లు ఆహ్వాన పత్రికలలో లేకపోవడం ముస్లింలను అవమాన పరచడమేనన్నారు. ఎన్నికల ముందు ముస్లింలకు ఎన్నోవాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ముస్లింలకు కల్పిస్తామన్న రిజర్వేషన్లు, ప్రత్యేక అభివద్ధి నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో ఉంటున్న ముస్లిం నాయకులు ఇప్పటికైనా ఆలోచించి బయటికి రావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ద్వారానే ముస్లిం మైనారిటీలకు తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో 21, 13వ డివిజన్ల అధ్యక్షులు మస్సూద్, జాని నాయకులు రజియా, పాషా, కలిమ్, తజమ్మల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి : డీఎం



నవతెలంగాణ-కమలాపూర్

టిఎస్ఆర్టిసి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని టిఎస్ఆర్టిసి వరంగల్ -1 డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని మర్రి పల్లి గూడెంలో సర్పంచ్ ఇనుగాల కిరణ్మయి విజయ్‌కుమార్ అధ్యక్షతన ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీసేవలను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. స్కూలు పిల్లలకు ఉచిత బస్సు పాసులు కాలేజీ విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సు పాసులు వికలాంగులకు 50 పర్సెంట్ రాయితీతో కూడిన ప్రయాణం డయాలసిస్ పేషెంట్లకు ఉచిత ప్రయాణం పెళ్లిళ్లకు శుభకార్యములకు అడ్వాన్సు లేకుండా అద్దె ప్రాతిపాదికన బస్సులు ఆర్టీసీ అందిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి బాలిక ఆత్మహత్య

నవతెలంగాణ-కాజీపేట

కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక పురుగుల మందు తాగి బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం కాజీపేటలో వెలుగు చూసింది. కాజీపేట సిఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు మేరకు కాజీపేట విష్ణుపురి వడ్డెర కాలనీకి చెందిన చెట్టి మానస (18) వడ్డేపల్లినందు గల పింగళి కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది. గత ఏడాది క్రితం మానస తండ్రి తిరుమలరావుకు పక్షవాతం వచ్చి ఇంటి వద్ద ఉంటున్నారు. తల్లి స్వరూప కాజీపేట మెయిన్ రోడ్డు పక్కన చిరు వ్యాపారంచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో మానసతల్లి షాపు వదకు వచ్చి పురుగుల మందు తాగి నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా జూబ్లీ మార్కెట్లోని హనుమాన్ టెంపుల్ వద్ద అస్వస్థతకు గురై కిందపడిపోయింది. అటుగా వెళుతున్న మహిళలు అట్టి విషయాన్ని గమనించి, మానసను ఎందుకిలా అయిందని వివరాలు అడగగా మానస పురుగుల మందు తగిందనీ తెలుపగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రైవేట్ వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ మానస మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో జీవితంపై విరక్తిచెంది పురుగుల మందు తాగి మానస ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు తెలిపారు.మృతురాలి తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైతులకు సబ్సిడీ మోటార్ల అందజేత

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఇటీవల సబ్సిడీ మోటార్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 20 మంది రైతులకు ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ మోటార్లను బుధవారం అందించారు. అనంతరం ఉద్యానవన శాఖ నర్సంపేట డివిజన్ ఇంచార్జి తిరుపతి మాట్లాడుతూ మరో విడత రైతులకు సబ్సిడీ మోటార్ల కోసం ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టెక్స్మో కంపెనీ డీలర్ రవి,ఏఈఓ శ్రీకాంత్, రైతులు అనుముల మల్లారెడ్డి, శ్రీకాంత్, బత్తిని రవి, గుండాల అనిల్ కుమార్, సవిత, సుదర్శన్, ఎల్లయ్య, సంపత్, ఇతర రైతులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక పోరాటదినం స్ఫూర్తితో ఉద్యమించాలి







నవతెలంగాణ-హనుమకొండ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను కాలరాస్తూ వారిని అణచివేస్తున్నారని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం అశోక సెంటర్ నుండి పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి అధ్యక్షతన జరిగిన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్నా మని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గాలు బ్రాహ్మణీయ, హిందుత్వ మనస్మృతి వ్యవస్థలను బలోపేతం చేస్తూ మహిళల హక్కులను కాల రాస్తున్నాయని ఆరోపించారు. శ్రామిక మహిళల పోరాటస్ఫూర్తిని చాటి చెప్పే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాలకవర్గాలు తప్పుదోవపట్టిస్తూ ముగ్గుల పోటీలు అందాల పోటీలు నిర్వహిస్తూ స్త్రీని బానిసగా మార్చేసి సిద్ధాంతాలను మహిళలపై రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలో వచ్చినప్పటినుండి మహిళలపై హింస పెరిగిపోయిందని భేటీ పడావో బేటి బచావో అన్న నినాదం నినాదం లాగానే మిగిలిపోయిందని బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై నేరాలలో అగ్రస్థానంలో నిలిచాయని ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పాలన కొనసాగిస్తూ మనుస్మృతిని అమలుపరుస్తూ మహిళలను వంటింటికీ పరిమితం చేసే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. మహిళా చట్టాలు ఎన్నిఉన్నప్పటికీ అమల్లో చిత్తశుద్ధి లేకపోవడం వల్ల నిందితులకు భయం లేకుండా పోయిం దని చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు మద్యంపై వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వాలు ప్రధాన ఆదాయవనరుగా భావిస్తూ విచ్చలవిడిగా మద్య ఏరులై పారిస్తున్నారని వీటి మత్తులో మానవత్వం మరిచి పశువుల్లాగా ప్రవర్తిస్తూ హింసకు పాల్పడుతున్నారని వెంటనే మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు .

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారత ఆ ని చెప్పుకునే ప్రగల్భాలు పలికే రాజకీయ పార్టీలు మహిళా బిల్లుకు మోకాళ్ళ అడ్డుతున్నాయని చట్టసభల్లో మహిళ ప్రాతినిధ్యం కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్న ఇంకా మహిళా బిల్లుకు మోక్షం కలగకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. పార్ల మెంట్లో కేవలం 14.9 శాతం మంది మహిళలు మా త్రమే ఉన్నారని వెంటనే మహిళా బిల్లును ఏకాభిప్రాయంతో ఆమోదించాలని డిమాండ్‌చేశారు. స్త్రీ పురుష సమానత్వానికి నూతన విద్య విధానంలో పాఠ్యాంశాలను ప్రవేశపెట్టాలని బాలికలకు కరాటే లాంటి ఆత్మరక్షణ పద్ధతులను నేర్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మ హిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దీన, య స్మీన్, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రజిత, ఉ మ, తిరుమల, లలిత తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా ఎర్రజెండా పార్టీ : సీఐటీయూ అధ్యక్షులు మాలోతు సాగర్

మట్టెవాడ : దేశం లో మహిళలను జనాభా సృష్టించే యంత్రాలుగా భావిస్తున్నారే తప్ప వారి రక్షణ పట్ల తీసుకునే చర్యలు శూన్యమని వరంగల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు మాలోతు సాగర్ అన్నారు. మహిళలు పనిగంటలు తగ్గించుకోవడం కోసం స మాన హక్కుల సాధన కోసం పోరాడి ప్రాణాలు అర్పించారనిదాని ప్రతిఫలమే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండల్ సిఐటియు రంగసాయిపేట ఏరియా శ్రామిక మహిళ కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని స్వప్న అధ్యక్షతన జక్కులొద్దిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. శ్రామిక మహిళల పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. కానీ నేటి పరిస్థితుల్లో మహిళను జనాభా సృష్టించే యంత్రంగా సమాజం భావిస్తూ చిన్నచపు చూస్తుందని దానికి తోడు పాలకులు మహిళల రక్షణ పట్ల వారికి చెందే హక్కుల పట్ల తీసుకుని చర్యలు శూన్యమని అన్నారు.

ఎర్రజెండా మహిళలకు తోడుంది కాబట్టి వివిధ ప్రాంతాల్లో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపునిస్తోందన్నారు ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా మహిళలు ఎదుగుటకు తోడ్పడింది అన్నారు. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్య రాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగతి పెంచే విధంగా ఈ దినోత్సవని జరుపుతారు అని అన్నారు మహిళలులేనిది ఏది లేదు అని గుర్తుకు చేసారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ రంగశాయిపేట ఏరియా కన్వీనర్ గణేపాక ఓదెలు, సీఐటీయూ కో కన్వీనర్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, కే రఘుపతి, వెలుగు మాధవి, పెద్ద లావణ్య, మున్ని కోమల, సుకన్య, కష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో...

హనుమకొండ : మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివద్ధి చెందుతుందని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. బుధవారం సీపీఎం హన్మకొండసౌత్‌మండల కమిటీ ఆధ్వర్యంలో కంచర్ల కుమరస్వామి అధ్యక్షతన హనుమకొండ కాళోజీ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 200ల మంది మహిళలతో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా అవి ప్రభుత్వాలకు చుట్టాలుగా కాకుండా మహిళల రక్షణ కోసం ఉపయోగపడాలన్నారు.ప్రతీ ఏడాది మార్చి 8నఅంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తారు. నేడు మహిళల హక్కులు, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష- లింగ సమానత్వంపై చర్చలు, వివిధ రంగాల్లో మహిళలుసాధించిన విజయాలు మొదలైన అనేక అంశాలపై సమాజం దష్టికి తీసుకు రావడానికి ఇది ఒక సందర్భం అన్నారు. మహిళలు ఒక సావిత్రి బాయిపూలే ఆశయాలు, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాటాలు చేస్తేనే మహిళలు హక్కులు సాధించుకోగలరని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, అలకుంట్ల మల్లయ్య, పల్లకొండ శ్రీకాంత్, సాంబరాజు శ్వేతా, బుడిదరాధ, కావ్యవిజయ్, రాంఖీ, రమేష్, రాజు, రాణి, రమ్య, శోభ పాల్గొన్నారు.

ప్రీతి ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ చేపట్టాలి

డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ సమన్వయకర్త జాతోత్ కిషన్ నాయక్



నవతెలంగాణ-హనుమకొండ

డాక్టర్ ప్రీతి ఆత్మహత్య మిస్టరీ పై రాష్ట్ర సిట్టింగ్ జడ్జితో న్యాయవిచరణ జరిపించాలని ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ సమన్వయకర్త జాతోత్ కమిషన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రీతి కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి హత్య సంఘటనను నిగ్గు తేల్చేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే కెఎంసి ప్రిన్సిపాల్ ను కాలేజీ హెచ్ఓడి ని ను ఎంజీఎం సూపర్డెంట్ ను సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా సైఫ్ పైన అతని అనుచరుల పైన హత్య నేరం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన వర్గానికి చెందిన డాక్టర్ డాక్టర్ ప్రీతికి న్యాయం చేయలేని వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఎర్రబల్లి దయాకర్ రావు, గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ధర్నాలు నాయకులు డిమాండ్ చేశారు, లేనియెడల జిల్లాలో అడుగడుగునా ఇద్దరు మంత్రులను తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఒక గిరిజన డాక్టర్ ప్రీతి హత్యగావించి బడితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు స్పందించారని మరియు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని గిరిజనుల పట్ల దళితుల పట్ల వివక్షత పాటించడం తగదని వెనువెంటనే స్పందించాలని లేనియెడల రానున్న ఎన్నికల్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రియాంక రెడ్డి సంఘటనలో దోషులను ఎన్కౌంటర్ చేయించిన ముఖ్యమంత్రి గిరిజన డాక్టర్ ప్రీతి విషయంలో ఎందుకు స్పందించడం లేదో గిరిజన ప్రజలు స్థానిక ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను నిలదీసి అడగాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ ప్రీతి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ మరియు లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ సరికొత్త ప్రణాళికలను రచించి ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్ ఎం. ఆర్.పి.ఎస్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మండకుమర్ మాదిగ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వీరన్నఅంబేడ్కర్ సంఘం కోఆర్డినేటర్ జన్ను భాస్కర్ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరం రాజు, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బానోత్ వసంత నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోరిక ఈశ్వర్ సింగ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోరిక ఉదయ్ సింగ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మయ్య రాథోడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బానోత్ సునీల్ నాయక్, అజ్మీర వెంకట్, బానోత్ నెహ్రూచంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మహిళా ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్టంలోని ప్రతీ మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ గోపితో కలిసి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఆరోగ్య మహిళా పథకం ద్వారా పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానల్లో ప్రతి మంగళవారం ప్రత్యేకంగా 57 ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే అనేక రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, తహసీల్దార్ కోమి అజ్మీరా, ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్,స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి - సోమేశ్వరరావు, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-పర్వతగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంప్ కార్యక్రమానికి రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ గుండా ప్రకాష్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు.

ధరణి పట్ల అలసత్వం లేకుండా పనులు పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



నవతెలంగాణ-పర్వతగిరి

ధరణి విషయాలపై ఎలాంటి పెండింగ్‌లో లేకుండా సత్వరమే పనులు పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ గోపి మాట్లాడుతూ జీఎల్ ఎంటిఎం 33, ధరణి విషయాలపై ఎలాంటి పెండింగులు లేకుండా సత్వరమే పనులు చేపట్టాలని సూచించారు. ఆయా సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ప్రజల విన్నపాలను స్వీకరించి పరిష్కారానికి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేందర్ జీ, తహశీల్దార్ కోమి అజ్మీరా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-హన్మకొండ

అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురసరించుకొని కేవీపీఎస్ హన్మకొండ సౌత్ మం డలం ఆధ్వర్యంలో సోమవారం అంబేడ్కర్ సెంటర్లో మహిళా కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల కార్యదర్శి దూడపాక రాజేందర్ మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకొచ్చినా వాటిని పగడ్బందీగా అమలు చేయకపోవడంతో మహిళలపై దాడులు ఇంకా కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. సంఘటిత, అసంఘటిత, రంగాల్లోని మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పనిప్రదేశాల్లో లైంగిక వేధింపులు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోరాటాల ద్వారా సాధించుకున్న మహిళల హక్కులు ఆచరణలో నిర్వీరమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ నేటికీ కల్పించలేదన్నారు. కావున అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో శ్రామిక మహిళలంతా హక్కులు, రక్షణ కోసం, చట్టాల అమలుకు పోరాటాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కావ్యశ్రీ, అర్షం రాంఖి, జోష్ణ, జాన్సీ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఎన్ఐటీ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా



నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని ఎన్ఐటి ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్‌కోలా అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాశాల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవితంలో సాధించాలని కషి పట్టుదల ఉంటే, ప్రతిదీ సాధ్యపడుతుందన్నారు. అలాంటిది కేవలం విద్య ద్వారానే సాధ్యపడుతుందని గుర్తు చేశారు. నేటి సమాజంలో విద్యార్థులు ఆలోచనలకు తగ్గట్టుగా భిన్నంగా ఆలోచించే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యతోపాటు వినయాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన స్వశక్తితోనే పైకి ఎదగడానికి ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సు విశాలమైన క్రీడాస్థలం కలిగిన కళాశాలలో కలిగి ఉండడం మీ అదష్టంమని అన్నారు. దీన్ని పునర్ నిర్మించుకోవడానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తన వంతుగా 5 లక్షల అందించేందుకు కషి చేస్తానని తెలపడం చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి అవకాశాలు ఉన్న మన కళాశాలను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెట్టాలని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కరుణాకర్, రాములు, సదానందం, వెంకట్, బాబురావు, గణేష్, జ్యోతి, అశోక్ కుమార్, నిర్మల, ఫర్వీన్, హరిప్రసాద్, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిల తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు గండ్ర గౌతంరెడ్డి ఏర్పాటు చేసిన జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటిసి గొట్టిముక్కల స్వాతి విష్ణు అన్నారు. మండలంలోని తాహారాపూర్‌లో జిఎంఆర్ఎం ట్రస్ట్ విన్ మోటార్స్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వ హించగా ఎంపిటిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, కొమ్ముల సంతోష్, ట్రస్ట్ సభ్యులు బొజ్జం ప్రవీణ్, యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
హనుమకొండ, వరంగల్
గురువారం 9 మార్చి 2023

కేటీఆర్ సభకు తరలిన మహిళలు

నవతెలంగాణ-పెద్దవంగర

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన కేటీఆర్ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా మహిళలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. సభకు వెళ్లే వాహనాలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలకు అన్ని విధాల చేయూతనందిస్తుందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. సభకు వెళ్లిన వారిలో శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్, ముత్తినేని శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, సుధాకర్, రాజు, మల్లికార్జున చారి, హరీష్ యాదవ్, నిమ్మల శ్రీనివాస్ ఉన్నారు.

పంటలు ఎండిపోతున్నా సాగునీరు ఇవ్వరా ?

నవతెలంగాణ-గార్ల

స్థానిక పాకాల చెక్ డాం ఏటి పరివాహక ప్రాంతాల్లో వరి పంటలు వేసుకున్న రైతులు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని తక్షణమే శ్రీ రాం సాగర్ నీటిని విడుదల చేయాలని మండల వైస్ ఎంపీపీ కట్టబోయిన శ్రీనివాస్ అధికారులను కోరారు. బుధవారం ఏటి పరివాహక ప్రాంతాల్లో ఎండిపోయిన పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల ఏటిలో నీరు లేక పంటలు ఎండిపోతుండతో రైతులకు ఎం చేయాలో తెలియని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శ్రీ రాం నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలను పరిశీలించిన వారిలో బిఆర్ ఎస్, సిపిఐ నాయకులు జి.వెంకటేష్, జె.వెంకన్ననగేష్, రాములు,భూషణం, రైతులు తదితరులు ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






నవతెలంగాణ-బయ్యారం

ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై అత్యాచారాలు హింసలు వివక్షత తీవ్రమవుతున్నప్పటికీ రాజ్యాంగ చట్టాలు దేనికి పనికి రాకుండా పోతున్నాయని, మహిళాభివద్ధిని దెబ్బతీస్తూ స్త్రీ పురుష అసమానత్వాన్ని పెంచి పోషిస్తున్న బ్రాహ్మణీయ పిత స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా ఉద్యమించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు తుడుం అనురాధ, వార్డు మెంబరు జింక రేణుక, యాకమ్మ, హైమావతి, స్వరూప, సుశీల, భూలక్ష్మి, వెంకటమ్మ, ఉపేంద్ర పాల్గొన్నారు.

113 వ అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినాన్ని పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో పిఓడబ్ల్యూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు తిరుపతక్క అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా ప్రగశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో స్త్రీల పైన రోజు రోజుకి హత్యలు,అత్యాచారాలు హింస విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. అత్యాచారాలు చేసినటువంటి నేరగాళ్లను అత్యాచారానికి గురైనటువంటి అమ్మాయిలు వాంగ్మూలం ఇచ్చినప్పటికీ అమ్మాయి వాంగ్మూలాన్ని పరిగణలోకి తీసుకొని న్యాయమూర్తులు యావజ్జీవ కారాగార శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. చట్ట సభలలో 33శాతం రిజర్వేషన్ కాకుండా సమాజంలో సగభాగమైన మహిళలకు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ సదస్సులో ప్రగశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి [illegible], పిఓడబ్ల్యు రాష్ట్ర కమిటీ నాయకురాలు జానకి, సంఘం ఉపాధ్యక్షులు పద్మ, [illegible] సభ్యులు సార కవిత, ఎండి కవిత, బొల్లం సోమక్క, లక్ష్మి, చంద్రకళ, ఉపేంద్ర, యాతం భారతమ్మ, తోకల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మరిపెడ ఎంపీపీ గులోతు అరుణ రాంబాబు బుధవారం మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి టిచర్లకు, పారిశుధ్య మహిళ కార్మికులకు, ఆశా వర్కర్లకు వార్డు సభ్యులకు,శాలువాతో సన్మానించి వారికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలే సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ లక్పతి, ఉప సర్పంచ్ సేల, మాజీ సర్పంచ్ బాబునాయక్,భాస్కర్, పంచాయతీ కార్యదర్శి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యతోనే సమాజంలో అభివద్ధి జరుగుతుందని చెప్పారు. మహిళల్లో ఆర్థిక, రాజకీయ, సామాజిక చైతన్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను, ఆయాలను పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ప్రతి మనిషిని ఈ సృష్టికి పరిచయం చేసిన మహిళను గౌరవించడం మన కర్తవ్యం అని ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారన్నారు. ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అంటూ మహిళలు తమ శక్తి సామర్ధ్యాలతో, స్వశక్తితో సాధికారత, సమానత్వం సాధిస్తూ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా తమ ఉనికిని చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం [illegible] ర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. సంఘ అధ్యక్షులు దీకొండ వెంకన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ [illegible] దినోత్సవంకు ముఖ్యఅతిథిగా మెగధాటి. రజిత డిసిసిబి నోడల్ ఆఫీసర్, [illegible] గుల్లపల్లి సింధు డీసీసీబీ మేనేజర్ కేసముద్రం, వైస్ చైర్మన్ అంబటి [illegible] రెడ్డిలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ [illegible] మహిళకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తూ వారి హక్కులను కాపాడవలసిన [illegible] ప్రతిఒక్కరిది, మహిళలపై దాడులు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా [illegible] చి ఆడపిల్లలను రక్షించుకుందాం, వారిని చదివిద్దాం ప్రతి మగవాని వి[illegible] వెనక ఒక మహిళ ఉంటది అనేది అతిశయోక్తి కాదు అన్నారు. మహిళా ది[illegible] సందర్భంగా ఎప్పటికీ మహిళలు గౌరవిద్దాం ఈ సందర్భంగా చైర్మన్ ,వైస్ [illegible] డైరెక్టర్లు వచ్చిన ముఖ్యఅతిథి మెగధాటి రజిత డిసిసిబి నోడల్ ఆఫీసర్, గు[illegible] సింధు డిసిసిబి మేనేజర్ కేసముద్రం, ధర్మిని. మౌనిక అసిస్టెంట్ మేనేజర్ [illegible] కే సముద్రం, తోట శోభ నాగన్న పిఏసిఎస్ డైరెక్టర్,, బొడ్డు లక్ష్మి బిక్షం పి[illegible] డైరెక్టర్, దాసరి శ్రీకర్ స్టాఫ్ డిసిసిబి, కంది హరిత స్టాఫ్ డిసిసిబి కేస[illegible] అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలతో ఘ[illegible]

[illegible]

సృష్టికి, సమస్త జగతికి మూలం స్త్రీ..

[illegible]

మహిళా హక్కులనుకాపాడాలి : ఐద్వా

[illegible] చడం మినహా మహిళలకు ప్రభుత్వాలు చేస్తున్నటువంటి సేవలు శూన్యమని వి[illegible] మర్శించారు. అనంతరం స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సదస్సులో జిల్లానాయకులు చింత మౌనిక,తాళ్లపల్లి రమా,మాజీ ఎంపిటీసి వంగూరి పద్మ,కందుకూరి సుజాత,నాగమణి, వి.రాంబాయి, కోమల తదితరులు ఉన్నారు.



కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై

సీపీఐ ప్రజా పోరు యాత్ర

- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఇ చ్చిన రాష్ట్ర విభజన హామీల అమలుకై ఈనెల 25 నుండి ఏప్రిల్ 5 వరకు కొనసాగే సిపిఐ ప్రజాపోరు పాదయాత్ర జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలో స్థానిక శ్రీనివాస కాలేజీ యందు సిపిఐ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరం శ్రామిక జనం పక్షాన నిలబడి అనేక ప్రజా పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ మార్చి 25 నుండి ఏప్రిల్ 5వ తారీఖు వరకు ప్రజా పోరు యాత్ర సాగుతుందని పేర్కొన్నారు. 25న బయ్యారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు ఈ యాత్రను ప్రారంభిస్తారన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మూడు రోజులపాటు యాత్ర కొనసాగుతుందని, 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు ,జనగామ, జిల్లాల సమగ్ర అభివద్ధికై కోరుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన నేటికీ పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ లను ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ రాజకీయ దివాలా కోరు విధానానికి నిదర్శనమని అన్నారు. మోడీ ప్రభుత్వం మోయలేని భారాలు వే స్తూ ప్రజా రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టడం సిగ్గు సేటుఅన్నారు.దేవుడి పేరుతో కుల మత ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతూ మరోపక్క రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలను అస్థిరపరిచే విధానాలను అవలంబిస్తుందని తీవ్రంగా మండిపడ్డారు.సిపిఐ ప్రజా పోరు పాదయాత్రల ను ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడడానికి పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి రషీద్, సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

- ఇంటర్మీడియట్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇంటర్మీడియట్ విద్యవిద్యార్థికి మంచిదశ అని ప్రతీవిద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఇంటర్మీడియట్ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి సమ్మెట సత్యనారాయణ, వరంగల్ జిల్లా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం ఆధ్వర్యంలో కళాశాల వార్షికోత్సవం వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఇంకో వారం రోజులలో ప్రారంభమవుతున్నందున విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగ పరచుకొని పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కోసం నాణ్యమైన విద్యనందిస్తుందని దాని ఫలితాలు ఈ పరీక్షలలో ఉత్తీర్ణ శాతంతో అందరికీ తెలియాలన్నారు. కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపినట్లు విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను పొందుతున్నారని మీరు త్వరలో మంచి ఫలితాలను రాబట్టి మీ జీవితాలకు ఈ ఇంటర్మీడియట్‌లోనే మంచిమార్గం ఏర్పరచుకోవాలన్నారు. కళాశాల స్థాయి లోనే విద్యార్థి తన జీవిత గమ్యానికి కావలసిన నైపుణ్యాలను గురువుల దగ్గర అందిపుచ్చుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ మహబూబాబాద్ ప్రిన్సిపాల్ నాయని వీరేందర్ మహబూబాబాద్ జిల్లా లైబ్రరీ సంఘం అధ్యక్షులు పి అశోక్ కుమార్, విశ్రాంత ఉపన్యాసకులు ఏరి నారాయణ, సూపరిండెంట్ ఫక్రుద్దీన్, లెక్చరర్ లు ప్రకాష్ బాబు, కవిరాజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దుప్పటి శ్రీనివాస్, స్పోర్ట్స్ ఇంచార్జ్ బాబు , రామ్మూర్తి వెంకటేశ్వర్లు మహేందర్ సతీష్ యాకన్న అనిల్ కుమార్ అనిత సుభాష్ స్పందన సైదా ప్రదీప్ కుమార్ సిబ్బంది గౌరీ శంకర్ లక్ష్మణ్ పాల్గొన్నారు

కేటీఆర్ రాక సందర్భంగా పలువురు నేతల అరెస్టు

నవతెలంగాణ-మహబూబాబాద్

మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పర్యటిస్తున్న సందర్భంగా బుధవారం తెల్లవారుజామున 4:00 గంటల సమయంలో వామపక్ష పార్టీల ప్రజా సంఘాల ఉద్యమకారులను కురవి పోలీసులు అరెస్టు చేశారు అరెస్ట్ అయిన నాయకులు పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, గిరిజన సంఘం నాయకులు మాలోత్ కిషన్ నాయక్, ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు, కురవి మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కొలిపాక వీరేందర్, ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి నిమ్మశెట్టి మురళి,లను ముందస్తుగా అక్రమ అరెస్టు చేశారు.

తెలంగాణ గిరిజన సంఘం కురవి మండల అధ్యక్షులు బానోతు దేవా నాయక్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గిరిజన సమస్యలపై, గిరిజన సంఘం రాజులేని పోరాటం చేస్తుందని, అందులో భాగంగానే, గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్ నాయక్ ని ముందస్తు అరెస్టు చేశారని, వారన్నారు, ఈ సమావేశంలో, తేజావత్ రాజా నాయక్, బొడ వెంకన్న నాయక్, వాంకుడోతు రమేష్ నాయక్, బానోతు శీను, బానోత్ లింగన్న

తొర్రూరు : కేసిఆర్ మహబూబాబాద్ జిల్లా తోర్రురు పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం కు పర్యటనకు వస్తున్న సందర్భంగా.. విద్యార్థి సంఘాల నేతల్ని ముదస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ ఉద్యమకారుడు జేఏసీ కో కన్వీనర్, రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ అన్నారు. అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచడం పోలీస్ స్టేషన్ కి తరలించడం దేనికి సంకేతం అని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం ఆనాడు ఆంధ్ర పోలీసుల చేతిలో దెబ్బలు తిని కేసులు పెట్టించుకుని .. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇలా అర్ధరాత్రి అక్రమ అరెస్టులు కేసులు పెట్టడం కోసమే నా తెలంగాణ సాధించు కుందని వారు అన్నారు. అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయాలని హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని, అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్, బిజెపి, వామపక్ష పార్టీ నాయకులు ఉన్నారు.

కేసముద్రం రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడమే ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తుందనానరు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలే సరైన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.ఈ అరెస్ట్ లలో నారాయణ పూరం రైతులు రవి నాయక్ ,తదితరులు ఉన్నారు.

బయ్యారం : ఐటీ శాఖ మంత్రి పర్యటన సందర్భంగా బుధవారం మండలంలో అఖిల పక్ష మరియు బీసీ జన సభ నాయకులను తెల్లవారుజామున అక్రమముగా అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అక్రమంగా అరెస్టులు చేసిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు ఈసం వేంకటేశ్వర్లు, న్యూడేమోక్రసి ప్రజాపందా నాయకులు బిళ్ళకంటి సూర్యం, బీసీ జన సభ నేత చల్ల గోవర్ధన్ మొదలగు వారు ఉన్నారు. అప్రజాస్వామికముగా చేస్తున్న అక్రమ అరెస్టులని ఖండించాలని వారు కోరారు.

కేటీఆర్ పర్యటన సందర్భంగా బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు, పీడీఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, ఇతర పార్టీల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు కోరారు.

పెద్దవంగర : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరు పర్యటన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్ కుమార్ అన్నారు. ఎస్సై రాజు ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీల నాయకులను అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేసి, స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో సీతారాం నాయక్, తలారి సోమయ్య తదితరులు ఉన్నారు.

చిన్నగూడూరు : మంత్రి కేటీఆర్ తొర్రూరు లో పలు అభివద్ధి కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా బుధవారం తెల్లవారుజామునే కాంగ్రెస్, బీజేపీ, విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు బిక్కు నాయక్, కిరణ్, ఆదాం, బిజెపి పార్టీ అధ్యక్షులు యాకయ్య, లక్ష్మణ్, మధు, విద్యార్థి నాయకుడు సోమన్న ఉన్నారు.

ఫోటో 2: పోలీసుల అదుపులో బ్రిడ్జి సాధన కమిటీ సభ్యులు

గార్ల : మంత్రి కేటీఆర్ జిల్లా లోని తొర్రూర్ పట్టణంలో పర్యటనలో భాగంగా మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులను బుధవారం ఎస్సై బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లలో నిర్బందించారు. ఈ సందర్భంగా అరెస్టు చేయబడిన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆ ప్రజాస్వామిక పాలనను అమలు చేస్తూ నిర్బంధాన్ని కొనసాగిస్తుందని ప్రతిపక్ష పార్టీల నాయకులు అధికార పార్టీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఏదైనా సమస్యపై వినతి పత్రాలు శాంతియుతంగా ఇవ్వడానికి సిద్ధం అవుతున్నప్పటికీ వారిని ముందస్తుగా అరెస్టు చేసి అక్రమంగా నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. అఖిలపక్ష పార్టీల నాయకుల అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఎస్ డి మండల కార్యదర్శి జి సక్రు, సిఐటియు మండల నాయకులు బండ్ల అప్పిరెడ్డి, సర్పంచ్ కుసిని బాబురావు, అఖిలపక్ష నాయకులు టి కష్ణ, జగదీష్, లోకేష్ తదితరులు ఉన్నారు.











ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-హన్మకొండ

అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా హనుమకొండ డైట్ కళాశాలలో డిటిఎఫ్ హన్మకొండ వరంగల్ జిల్లా శాఖల మహిళా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు సుభాషిణి, సబియామదాహత్ ,భారతి మరియు అరుణాదేవి గారలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన అడ్వకేట్ గోపికా రాణి, డాక్టర్ రచన, సుమిత్రా దేవి, డిటిఎఫ్ ఉపాధ్యక్షురాలు అంజనీ దేవిలు మాట్లాడుతూ సమాజానికి స్త్రీ, పురుషులు రెండు చక్రాల వంటి వారిని ,ఈ సమాజం ముందుకు సాగాలంటే స్త్రీ,పురుషులు సమానత్వం ప్రాతిపదికన కలిసి పనిచేసినప్పుడే సాధ్యమవుతుందని తెలిపారు.అధ్యాపక జ్వాల సంపాదకురాలు కళావతి మాట్లాడుతూ పెట్టుబడి దారి సమాజంలో శ్రమ ఉత్పత్తిలో స్త్రీల భాగస్వామ్యం అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమ కొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ సుదర్శనం, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోవిందరావు ,యాకయ్య, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం.గంగాధర్, డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి, సిఎంఎస్ బాధ్యులు కళ, రమ, పద్మ లత, సత్య, శ్రీదేవి, సుభద్ర, మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దుగ్గొండి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ మంజుల అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం బాలసముద్రంలో తెలంగాణఫ్రెండ్స్ అసోసియేషన్ (టీజీఫ్యాక్ట్)ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంజుల మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా అని రంగాల్లో రాణిస్తున్నారు . టీ జీ ఫ్యాక్ట్ సంఘాన్ని స్థాపించి 10 సంవత్సరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం టి జి ఫ్యాక్ట్ సభ్యులు వనిత, కోమల, సునీత, రజని, రజిత, సుప్రజను ఘనంగా సన్మానించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ హనుమకొండ రిజిస్ట్రేషన్ నెంబర్ 411/2012 అధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ చంద్రకళ కన్వీనర్ గా వ్యవహరించగా ముందుగా పబ్లిక్ గార్డెన్ మహిళ పారిశుధ్య కార్మికులను ఆహ్వానపరిచి వారిని శాలువా పూలమాలతో సన్మానించి చీరలను బహుకరించి బీజెపి అధ్యక్షురాలు రావు పద్మచే సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసోసియేషన్ అడ్వైజర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ గారు మాట్లాడుతూ మహిళలకను మహిళా దినోత్సవ సందర్భంగానే గౌరవించడం కాదు వారికి సామాజికంగా రాజకీయంగా సమన్యాయం చేస్తూ చట్టసభలలో వారికి సరియైన రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి విజయలక్ష్మి, వల్లాల జగన్ గౌడ్, చంద్రకళ, వేం వాసుదేవరెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, ఎంఈఓ సారయ్య, టి సురేష్, దాసు, కుమారస్వామి, పద్మజ దేవి, స్వర్ణలత, అన్నపూర్ణ, జ్యోతి, మదన్ మోహన్‌రెడ్డి, ఆర్.కృష్ణ, అనిల్ కుమార్, భాగ్యలక్ష్మి, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో వారి స్కిల్స్ ని బట్టి అన్ని రంగాలలో ఎదగాలని, తద్వారా పురుషులతో సమానంగా రాణించాలని వాకర్స్ ఇంటర్నేషనల్ 303 కోశాధికారి, హనుమకొండ పబ్లిక్ గార్డెన్ మహిళ వాకర్స్ అధ్యక్షురాలు కూరాకుల భారతి ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో బుధవారం వాకర్స్ ఇంటర్నేషనల్ 303 జాయింట్ సెక్రెటరి, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గార్డెన్‌లో పనిచేసే మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించి, సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన 303 ఆర్. సి. తడక కుమారస్వామి, కోశాధికారి కూరాకుల భారతి ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ వాకర్స్ జాన్ మహమ్మద్, అన్వర్, రాజేందర్ రెడ్డి, మేడారపు సుధాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళా (ఉమెన్ క్లినిక్) ను 6వ, 8వ డివిజన్ కార్పొరేటర్లు చెన్నం మధు,బైరి లక్ష్మీలు బుధవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య రక్షణ కొరకు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు దాటిన మహిళలందరూ ప్రతి మంగళవారం ఒపి సేవలు ఉంటాయని మహిళలు అందరూ వినియోగించుకోవాలని 6 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ చెన్నం మధు అన్నారు.మహిళ దినోత్సవం సందర్భంగా ఈ హాస్పిటల్ లో ఉన్న మెడికల్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం మహిళా ఉద్యోగులకు మహిళా సిబ్బంది వారు చేస్తున్న సేవలకు వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దీప్తి యూపిహెచ్‌సీస్టాఫ్ సరిత వేణు శరత్ ఉపేంద్ర చారీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని వివిధ గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ మహిళా ప్రజాప్రతినిధులను, అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని ఘణంగా సన్మానించారు. కన్నారంలో సర్పంచ్ మార్క మల్లిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఐకెపి అధ్యక్షులు, సిఏ, పంచాయతీ సిబ్బంది తదితరులతో పాటు పలువురు మహిళలను సన్మానించారు.అనంతరం మహిళా సర్పంచులను గ్రామస్తులు సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాలలో రాణిస్తున్నారని, సమాజం వారిని ఇంకా ప్రోత్సహించాలన్నారు.

మట్టెవాడ : మహిళల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం పాటు పడుతుందని కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నల ఆడ పిల్లల వివాహాల కోసం ప్రవేశపెట్టారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి వారందరినీ శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో మహిళలకు ఎటువంటి కష్టాలు వచ్చిన తోబుట్టులా తాను ముందు ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మహిళా నాయకులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ మహిళ కార్మికులకు ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండా ప్రభాకర్‌గుప్తా ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుసుమ సతీష్, బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌లు మహిళా పారిశుద్ధ కార్మికులకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీఎస్ కార్యదర్శి ధారా పూర్ణ సంతోష్, పబ్బతి నాగభూషణం, కోశాధికారి గుండా రమేష్, సలహాదారులు ఎల్లంకి రాజయ్య, మూకాంబికా చిట్ఫండ్ అధినేత దొడ్డ రమేష్ , దివ్వెళ పూర్ణ,లు పాల్గొన్నారు.

శాయంపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతిని బిఆర్ఎస్ మండల నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచులు గుర్రం రవీందర్, తోట కుమారస్వామి, నర్రా కుమారస్వామి, పార్టీ అధ్యక్షుడు సామల మధుసూదన్, నాయకులు మారపల్లి మోహన్, పాపయ్య, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

శాయంపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ స్వర్ణలత పాల్గొని మహిళల హక్కుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత రెడ్డి పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు బుధవారం ఘన సన్మానం చేశారు అంగన్వాడీ ఏఎన్ఎం ఆశ మహిళా వార్డు సభ్యురాళ్లు సిఏ గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు శాలువలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ సర్పంచ్ కొమురయ్య ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ ఎంపీఓ నాగరాజ్ ఈవో పూర్ణచందర్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి : ప్రపంచవ్యాప్తంగా ఒకవైపు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నప్పటికీ, మరొకవైపు దళిత బహుజన మహిళల మీద వివక్షత నేటికీ కొనసాగుతుందని ఇది దురదృష్టకరమని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహనీయురాలు మాత సావిత్రిబాయి పూలే,అమ్మ రామాబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు బొతు రాధ, శశికళ, రేణుక, మల్లమ్మ, సమ్మక్క, బాగ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రానించాలని సమాజాభివద్ధికి పాటుపడాలని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం పెద్దా చెరువు కట్టపై హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా వాకర్లు ఆరేల్లి జయప్రద , నైనాల విజయలక్ష్మి, కందుకూరి అరుణ, పెద్దమ్మ లక్ష్మి, గడ్డం వసంత, పలువురు మహిళా వాకర్లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, హసన్ పర్తి వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుతోట రమేష్, కోశాధికారి ఆరేళ్ల వెంకటస్వామి, వాకర్లు బరుపాటి జగదీశ్వర్, ఆకుతోట చంద్రమౌళి, కేదాశి వెంకటేశ్వర్లు, కోడేల మురళి, పావుశెట్టి వెంకటేశం, వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ సానేటరి ఇన్ స్పెక్టర్ దారావత్ భాషానాయక్ అన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హసన్‌పర్తి మహిళా పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళా కార్మికులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జవాన్లు బిక్షపతి, సుజాత, నాగరాజు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలోని అశోక్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ గొర్రె కవిత రవి అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా అంగనవాడి టీచర్లుగా గ్రామానికి సేవలు అందిస్తున్న శమంతకమణి, విజయ కుమారికిలకు సర్పంచ్ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరికీ ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, సిఏలు కరుణ, కరుణశ్రీ, ఏఎన్ఎం జాడి రామ తదితర గ్రామ మహిమలు పాల్గొన్నారు.

పరకాల : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకష్ణ మాట్లాడుతూ సమాజ స్థితిగతులకు అనుగుణంగా మహిళల్లో మార్పు రావాలని ఆ మార్పు ఆర్థిక అభివద్ధి ,సమాజ అభివద్ధిలో భాగమై ఉండాలన్నారు. నేటి సమాజంలో అమ్మాయిలను ,అబ్బాయిలను సమాన స్థాయిలో చూడడంతో పాటు వారి స్థితిగతులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ వారి అభివద్ధిపై దష్టి సాధించాలని అన్నారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా కమిటీ ఎల్లంకి శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు.

మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ అశ్విని నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ కిషోర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర చాలా అత్యంత విలువలతో కూడుకున్నదని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిం చడంతోపాటు కుటుంబ ,సామాజిక బాధ్యతల్లో ముందుండాలని అన్నారు .కుటుంబ బాధ్యత లో భాగంగా పిల్లల పట్ల సున్నితమైన మనసుతో వారిపట్ల ఉంటూ వారి అభివద్ధికి దోహదపడాలని, సెల్ఫోన్లో, సోషల్ మీడియా, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ దేవేందర్, నరేందర్, పోలీస్ సిబ్బంది నాగరాజ్, హెూంగార్డ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : బహుజన సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు మహిళా అధ్యక్షురాలు సోమలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులచే కేక్ చేయించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది అనిత, రూపా, అన్నపూర్ణ, అమతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవల వల్లె మన జిల్లా, రాష్ట్రం, దేశం స్వచ్ఛందంగా ఉందన్నారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణిస్తున్న మహిళలపై ఇప్పటికీ వివక్షత కొనసాగడం బాధాకరమన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాలను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పి ప్రతినిధులు కందగట్ల హరిత, దేవిక, శ్రీలత, మున్ని పాల్గొన్నారు.

కాజీపేట : కాజీపేట మండలం మడికొండ నందు గల ఏకశిలా పబ్లిక్ స్కూల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం అధికారిని పి జయ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర ముఖ్యమైనది, స్త్రీలను ప్రతి ఒక్కరు గౌరవించలేని, మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. అనంతరం పాఠశాల అధ్యాపక బందం ముఖ్య అతిథులను మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కందికొండ బిక్షపతి, వైస్ ప్రిన్సిపల్ దీపక్, ఉపాధ్యాయులు శివకష్ణ, దేవేందర్, అభేదా శ్రీలత, సౌమ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : బుధవారం ఫాతిమా నగర్ లో గల మెలుహ రైసింగ్ సన్ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు మరియు మహిళ ల యొక్క శక్తులను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ మహిళలందరినీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వరంగల్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి వారందరినీ శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నర్సంపేట : మహిళలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించాలని అదనపు డీసీపీ కే.పుష్ప అన్నారు. బుధవారం బాలాజీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో నిర్వహించిన 'వావ్ ఉమెన్ ఆఫ్ వర్త్' అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అదనపు డీసీపీ మాట్లాడారు. మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తామే ఎదుర్కోగలమనే విశ్వాసం పెంచుకోవాలన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న అనేక మంది మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మీ, కళాశాల సెక్రటరీ డాక్టర్ జీ.రాజేశ్వరెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ఏ.వనజ, కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఏవో సురేష్, కోఆర్డినేటర్ డీ.పవన్‌కుమారి, భానురేఖ తదితర అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గుజ్జుల ఉమా అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ సాధికారిత పేరిట అనేక హామీలను ఇచ్చి అమలు చేయడంలో విఫలమైయ్యాయన్నారు. మనువాద భావజాలాన్ని విస్తరింపజేసి మహిళా హక్కులను కాలరాస్తున్నాయన్నారు. దేశంలో మహిళలపై హింస అనేక రూపంలో పెట్రేగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు హింస నిరోధక చర్యలు చేపట్టాడడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.

ఈ క్రమంలో మహిళలు ఏకమై హక్కులకై పోరాడాలని సూచించారు.ఐద్వా ఆధ్వర్యంలో సమస్యలపై నిరంతర పోరాటాలను చేపడుతుందని ఇందులో పెద్ద సంఖ్యలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శి ఎండీ.ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, నాయకులు తాళ్లపెల్లి ప్రవళిక, పాశం శ్రీలత, జెట్టి విజయలక్ష్మి, గణిపాక ఇంద్ర, శీలం యాకలక్ష్మి, గట్టి సమ్మక్క తదితర మహిళలు పాల్గొన్నారు.

మహిళలు శ్రమ దోపిడి, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు తోట చంద్రకళ అన్నారు. బుధవారం పాల కవిత అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్య అతిథిగా చంద్రకళ మాట్లాడారు. సమాజంలో సగభాగమైన మహిళల పట్ల వివక్షత చూపుతూ పార్లమెంట్‌లో మహిళ బిల్లును ప్రవేశపెట్టడడం లేదన్నారు. మహిళలపై రోజంటికీ పెరుగుతున్న అత్యాచార సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. నియంత్రించడంలో పాలకులు విఫమౌతున్నాయన్నారు. మహిళలు అభద్రత జీవితంలో గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రమ దోపిడి, హిందూమత ఛాందవాసవాదులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు.ఈ కార్యకమలో ఎస్ఎఫ్ఐడబ్ల్యూ మండల కార్యదర్శి మమత నాయకురాలు దేవసాల సరిత, వెంకటలక్ష్మీ, మంజు, గుణపతి, పర్వీనా, ఉపేంద్ర, సోని తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య డిగ్రీ కళాశాలలో..

పట్టణంలోని ఆచార్య డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ప్రిన్సిపాల్ జీజుల సాగర్ మాట్లాడుతూ మహిళలు ధైర్యంతో సవాళ్లను ఎదుర్కోవాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సమస్యలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వాలు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. మహిళ సమస్యలు, హక్కులు, వాటిని పరిష్కారాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులను సన్మానించారు. అధ్యాపకులు సారంగం,రామ్‌కిషోర్,నూతన్ ప్రసాద్,సుష్మిత, జావీద్, సుమన్, శివ ప్రసాద్, మల్లేశం, నాగరాజు, రవి, పల్లవి, సాంబరాజు, సౌజన్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



































చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తం సేకరణ

నవతెలంగాణ-వెంకటాపురం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఏటూర్‌నాగారం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సహకారం తో బుధవారం 20 యూనిట్ల రక్తం సేకరించి అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు,ఎస్సై తిరుపతి రావు,జడ్పీటీసీ పాయం రమణ చేయూత సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ను అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రక్తదానం ఎన్నో ప్రాణాలను కాపాడుతుంది అన్నారు. ఏజన్సీ ప్రజలకు రక్త దానంపై అవగాహన కల్పిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందించడం ఆనంద దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాయి, తేజ, శశికుమార్, నందిని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-తరిగొప్పుల



మండలం కేంద్రంలోనీ రైతు వేదిక భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసు అథారిటీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాదులు పాల్గొని మాట్లాడుతూ... స్త్రీల పట్ల అందరూ గౌరవంతో ఉండాలని వారి హక్కులకు, స్వేచ్ఛకు ఎవరు భంగం కలిగించద్దని అన్నారు. వారిని అన్ని రంగాలలో సమానంగా చూడాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యా చారాలను అరికట్టేందుకు చట్టాలను వినియోగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా లీగల్ సర్వీస్ కౌన్సిల్ న్యాయవాదులు ఇట్టబోయిన జోత్స్న, స్వప్న, భవాని , బాలకష్ణ ,మండల సమైక్య మహిళా అధ్యక్షురాలు సీఏ , వివో లు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-పాలకుర్తి



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు అన్నారు. అంచర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజిత తో కలిసి శ్రామిక మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) ఆధ్వర్యంలో ఫెత్ క్రైస్ట్ టెంపుల్ ఐసిసి వయం మినిస్ట్రీస్ సౌజన్యంతో అంగన్వాడి వర్కర్స్, ఆశా కార్మికులు, పాలకుర్తి గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు దుప్పట్ల పంపిణీ అభినందనీయమన్నారు. హక్కుల సాధన కోసం మహిళలు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీటీయూ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, ప్రజా సంఘాల నాయకులు జీడి సోమయ్య ఐప్వా నాయకురాలు మామిండ్ల స్వర్ణ, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ పురంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని లక్ష్మీనారాయణ పురంలో సర్పంచ్ మల్యాల సరిత పరుశరాములు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ముందు వరుసలో నిలవాలి : పుష్పరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి



పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలవాలని వృత్తి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పుష్పారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మేడారంలో హెచ్డిఎఫ్సీ ఆర్థిక సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుష్పరెడ్డి హాజరై ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, కన్నాయిగూడెం మండలాలకు చెందిన 100 మంది మహిళలతో ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌డిఎఫ్ ఆర్థిక సహకారంతో మహిళలను ప్రధాన్యంగా తీసుకొని ఆదివాసీ సమ్మక్క సారలమ్మ రైతు ఉత్పత్తిదారుల సంగం ఏర్పాటు చేశామన్నారు. మహిళలు హెచ్డిఎఫ్సి సహకారాన్ని వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని అన్నారు. బాలికలను చిన్న చూపు చూడకుండా విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. సంస్థ ఉద్యోగులు అఖిల్, ప్రశాంత్, బాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుతత్ వినియోగదారుల సదస్సు : ఏఈ

నవతెలంగాణ -కొడకండ్ల

మండల కేంద్రంలో నేడు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగ దారుల సదస్సు నిర్వహించడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ రాములు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారుల ప్రజలు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. లో వోల్టేజ్ సమస్యలు, పేరుకు పోయిన విద్యుత్ బకాయిల సమస్యలపై ఉన్నతాధికారులకు తెలిపితే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.



అత్యాచారాలను అరికట్టాలి : ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ

నవతెలంగాణ-భూపాలపలి

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు భారత మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సుగుణ మాట్లాడుతూ.. మహిళలపై వివక్షత చూపరాదని, మహిళలు అన్ని రంగాల్లో మగవారితో సమానంగా దూసుకుపోతున్నారని అన్నారు. చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన బిడ్డ డాక్టర్ ప్రీతిని తోటి మెడికల్ విద్యార్థులు వేధించడంతో ఆత్మహత్య చేసుకుందని ఇలాంటి వేధింపులు అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. ప్రత్యేక చట్టాలు తెచ్చి దాడులు జరగకుండా చూడాలన్నారు. దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు ఉండాలని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు మహిళలు సన్మానించారు. టీచర్లు, లాయర్, పోలీస్, డాక్టర్, ప్రజాప్రతినిది మహిళలు ఆకుతోట రజిత, కలవాల జలజ, బామాండ్లపల్లి. శిరీష,కునూరి అక్షయ, సుధారాణి, మోట పలుకుల సుజాత, జడలరాజేశ్వరి,పొనగంటి లావణ్య, వనిత, శోభా, చల్లమౌనిక,గాండ్ల సౌజన్య, గోలి లావణ్య మమతా పాల్గొన్నారు.

ప్రారంభానికి ఆలయం సిద్ధం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అకినేపల్లిమల్లారంలో నాసిరెడ్డి వినయకుమార్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో రూ.13 లక్షలతో నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయాన్ని ఈ నెల 13న బీఆర్‌ఎస్ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చేతుల మీదుగా ప్రారంబించనున్నట్లు ట్రస్టు చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తెలిపారు. బుదవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మంగపేట, పినపాక మండలాలకు జంట గ్రామాలైన అకినేపల్లిమల్లారం, టి.కొత్తగూడెం గ్రామాల ప్రజల కోరిక మేరకు ఈ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సుమారు 13 లక్షలతో నిర్మించిన నూతన అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని 13న రేగా కాంతారావు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంబిస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

మహిళలకు సీఎం కేసీఆర్ పెద్దపీట : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జనగామ పట్టణ సమీపంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి పాల్గొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు నిర్వహించిన పలు సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రంగంలో నెంబర్ వన్‌గా నిలుస్తున్న ఘనత మహిళలదే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మహిళల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. జనగామ జిల్లా మహిళలకు రూ.8 కోట్లు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కేవలం జనగామ నియోజకవర్గంలోని ఇప్పటివరకు నూట 80 కోట్ల కళ్యాణ లక్ష్మి డబ్బులను ప్రభుత్వం అందజేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు. మహిళా సంక్షేమాన్ని కోరుకునే సీఎం కేసీఆర్‌ను అంరూ దీవించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు కేంద్రం ఈడీ నోటీసులు ఇవ్వడం సరైంది కాదన్నారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర మహిళా సంఘం సభ్యురాలు జి పద్మ, అదనపు కలెక్టర్ ప్రభువు దేశాయి, ఆయా మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు మార్కెట్ కమిటీ చైర్మన్ లో సర్పంచులు ఎంపీటీసీలు మహిళలు పాల్గొన్నారు.

స్వేచ్ఛ, సమానత్వం కోసం ఉద్యమించాలి : ఐద్వా,సీఐటీయూ

నవతెలంగాణ జనగామ



మహిళలు స్వేచ్ఛ సమానత్వం చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇర్రి ఆహల్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తిరాజు కోరారు. జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐటీయూ, ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చీర రజిత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా మహిళలు లింగ వివక్ష, అణచివేతకు గురవుతున్నారని అన్నారు. గృహహింస, వరకట్న వేధింపులు, భ్రూణ హత్యలు మహిళలపై అత్యాచారాలు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు నిత్యం శ్రామికులుగా శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మహిళా సాధికారత పేరుతో కేవలం ఓట్లు దండుకోవడం కోసమే మహిళల మధ్య పెడుతున్నారని అన్నారు మహిళల జీవితాల్లో మార్పు రావాలంటే మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించడంతోపాటు స్వేచ్ఛ సమానత్వం సమాజంలో ఉండాలన్నారు. మహిళల వేషధారణ పై బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ మతోన్మాద శక్తులు ఆంక్షలు విధించడం సిగ్గుచేటు అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, ఎస్ రమేష్, ఐద్వాసీఐటీయూ జిల్లా పట్టణ నాయకులు సుంచు విజేందర్ జోగు ప్రకాష్ శ్రీలత గౌసియా ,శిరీష శాంత మహేశ్వరి నాజియా బిట్ల లక్ష్మి ఎర్ర రజిత శారద తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా అంతర్జాతీయ దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని బుదవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాద్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా ఉపాద్యాయులు పీజీ ప్రధానోపాద్యాయులైన పొదెం మేనక, మంజులలను ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు శాంతకుమారి, అనసూర్య, వరలక్ష్మీ, నాగమణి, భాగ్యమ్మ, నాగమ్మ, అనసూయ, కష్ణవేణి, విజయ, కవిత, స్రవంతి, విజయలక్ష్మీలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి

మహిళలు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకొని కుటుంబ ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాలని కాకతీయ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజకుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్యాంకు సిబ్బంది మహిళా ఖాతాదారులతో మహిళా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. సిబ్బంది జనార్ధన్ తో పాటు మహిళలు యాస పూలమ్మ పన్నాల యమునా సామ సరోజన సామ కవిత జల్లెల్ల స్రవంతి భూక్య భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : మండలంలోని పసర గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని దిశా ప్రొటెక్షన్ ఫౌండేషన్ వారు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షురాలు జయమ్మ అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లల లీలారాణి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇరుగు పైడి మహాజ సోషలిస్ట్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్‌ను మహిళలు సన్మానించారు. పెరుమర్ల మాధురిలి జిల్లా అధ్యక్షురాలు, బొల్లి సజన మహిళా సాధికారత జిల్లా అధ్యక్షురాలు, లిసాయిని రజితలి వాజేడు మండల అధ్యక్షురాలు, పసర గ్రామ గౌరవ సభ్యురాలు ఏనుగు సునీత గారు, లిమడిపల్లి వెంకటేష్ మాదిగ, తోకల రాంబాబు మాదిగ, ఇరుగు ఆజాద్ మాదిగలి, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురుషులతోపాటు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపిపి మల్హర్ రావు కోరారు. మల్లారం గ్రామంలో సర్పంచ్ గొనె పద్మ శ్రీనివాసరావును పాలకవర్గం, సిబ్బంది ఘనంగా సన్మానించారు.సిబ్బందిని సర్పంచ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవిన్ పాల్గొన్నారు.

గణపురం : మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కేటీపీపి ఉద్యోగుల కాలనీలో సునీత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున మహిళలు ఉద్యోగులు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చిట్యాల: మహిళలు సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి గొర్రె సాగర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లక్క ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

కాటారం : మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

రేగొండ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండలంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ పున్నం లక్ష్మి రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇందిరామ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని అన్నారు. పిహెచ్‌సి వైద్యాధికారిణి హిమాబిందు, ఐకెపి మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలను బీఆర్‌ఎస్ మహిళా మండల అధ్యక్షులు ఏలుబాక సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షులు అయిత శకుంతల, మండల ప్రధాన కార్యదర్శి మమత, భాగ్యలక్ష్మి, సమత పాల్గొన్నారు

క్లాత్ కటింగ్ మిషన్ బహుకరణ



మహాదేవపూర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టైలరింగ్ వత్తి,ఉపాధిలో రాణిస్తున్న ఆదర్శ మహిళలను ఘనంగా సన్మానించారు. టైలరింగ్ వత్తిని చేపట్టి మహిళల ఉపాధికి దారి చూపిన మహిళా సంఘానికి తన వంతు సాయంగా 7వేలు విలువైన క్లాత్ కటింగ్ మిషన్‌ను బహుమతిగా అందజేశారు. సర్పంచ్ శ్రీపతిబాపు మార్కెట్ కమిటీ చైర్మెన్ పెండ్యాల మమత, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, వార్డు సభ్యులు కొక్కు మీనా,సలెహా బేగం,గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, వెలుగు ఏపీఎం, ఏవోలు,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ ఆలీ, శ్రీ కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ, బీఆర్ ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, మండల మహిళా సీనియర్ నాయకురాలు పాల్గొన్నారు.

ఐచ్చన్నపేట : బిషప్ తుమ్మ బాల స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ప్రిన్సిపాల్ జోసఫ్, టీచింగ్, నాన్ టీచింగ్ మహిళలందరినీ శాలువాలతో సత్కరించారు.

టిఎన్జీఓస్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో టిఎన్జీఓస్ ములుగు జిల్లా కమిటీ,టిఎన్జీఓస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ సింగ్ ఠాకూర్,కార్యదర్శి పోలురాజు , మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య పాల్గొని మాట్లాడారు. మహిళలకు క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం టిఎన్జీఓస్ మహిళా విభాగంలో పనిచేస్తున్న మహిళలను అవార్డులతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు. టిఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి పోలు రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య,వైస్ ప్రెసిడెంట్ మహేందర్,కుమారస్వామి,సహ కార్యదర్శులు శ్రీధర్,కష్ణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ విద్యాసాగర్, అంగన్ వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ రేగూరి సరోజ, ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సన్మానాలు

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆరోగ్య కేంద్రంలోని బుధవారం సిబ్బందిని శాలువతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

గణపురం: మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ లో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికురాళ్లకు సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు సన్మానించారు. ఉప సర్పంచ్ ఎండీ రజియా. వార్డు సభ్యులు ముదురు కోల్ల విద్యాసాగర్, పంచాయతీ కార్యదర్శి హరి చంద్రరెడ్డి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు

ఎంజీఎం హైస్కూల్‌లో

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లొ బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం సమాజంలో మహిళల పాత్ర అనే అంశంపై వివిధ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ రెస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య,వైద్య ,వ్యాపార,క్రీడా ,టెక్నాలజీ రంగాల్లో మహిళలు ముందున్నారన్నారు. ప్రిన్సిపల్ మధుకర్, పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ఉపాధ్యాయినీలు శిరీష, సుమలత, మణి, రేవతి పాల్గొన్నారు.

చిట్యాల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీపీ దావు వినోదా వీర రెడ్డిని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మండల కేంద్రంలో బుధవారం సన్మానించారు. చిట్యాల మండల కమిటీ జన్నే యుగేందర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య జెడ్పిటిసి గొర్రే సాగర్ పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో రామయ్య జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ మండల నాయకులు సరిగొమ్ముల రాజేందర్ గుర్రం రాజమౌళి గురుకుంట్ల కిరణ్ గుర్రం తిరుపతి కట్కూరి రాజేందర్ కట్కూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐచ్చన్నపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లోని 93 - 94 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు నీలం వేణు, డివిఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు,పీఏసీఎస్ చైర్మెన్ పులిగిల్ల పూర్ణచందర్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపుబాలరాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వార్డ్ మెంబర్ కోడూరి మహాత్మ చారి, తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : సఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జనగాం సమ్మక్క, ఏటూరు ఎంపీటీసీ చిట్యాల శైలజలను జెడ్పీటీసీ నామాకరం చంద్ గాంధీ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. బుట్టాయిగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ కావిరి పద్మ చిన్నికృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళల దినోత్సవం నిర్వహించారు. బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధి మహిళ ఉద్యోగులను సన్మానించారు అనంతరం సర్పంచ్ పద్మ చిన్నికృష్ణ మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఎంపీడీవో పని చంద్ర, పీఏసీఎస్ చైర్మెన్ కోనూరు అశోక్, వైస్ చైర్మన్ బొల్లె భాస్కర్, కొట్టే పాపారావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా, సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ , రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అబ్బు ప్రవిణ్ కారోబార్ సమయ్య,బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయింపు

సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, ఎమ్మార్వై సాంబయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ లో గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్ల స్థలాల గురించి ఐదున్నర ఎకరాలు భూమి కొనుగోలు చేసింది. అందులో నిరుపేదలకు 30 ఇండ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చారు. అందులో మిగిలిన భూమిని అన్యాక్రాంతం కాకుండా ఎవరు కబ్జా చేయకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఎంఆర్ఐ), సర్వే రంజిత్ పోలీస్ అధికారి, స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల భూమిని పరిశీలించారు. త్వరలో ఇండ్లు లేని నిరుపేదలకు గ్రామ సభ నిర్వహించి పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు మంజూరి చేస్తామని తెలిపారు. ఎవరు కూడా అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇండ్ల స్థలాలలో ఇల్లు నిర్మించరాదని హెచ్చరించారు.

సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ

మండలంలోని కాటాపూర్ లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇవ్వాలని బుధవారం ములుగు జిల్లా సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు నిరుపేద కుటుంబాల వారితో పేదల ఇళ్ల స్థలాల సదస్సు నిర్వహించారు. దీనికి వెంటనే ప్రభుత్వ అధికార ఘనం స్పందించి స్థానిక తహసిల్దార్ ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ గ్రామ ప్రముఖులతో వివిధ వివిధ పార్టీల నాయకులతో గ్రామసభ నిర్వహించారు. మళ్లీ గ్రామ సభలో నిరుపేదలను గుర్తించి ఇండ్ల స్థలాలు మంజూరి చేస్తామని తెలిపారు. అన్యాక్రాంతంగా ఎవరు కూడా ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు వేసుకో రాదని, చట్ట రిత్యా శిక్షారులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై సాంబయ్య, సర్వేయర్ రంజిత్, పోలీస్ అధికారి సాంబయ్య, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, కేజీకేఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పులి చిన్న నరసయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి దానక నరసింహారావు, నాయకులు మేడిశెట్టి మల్లయ్య, వహీద్ దేశోజు కోటయ్య పాల్గొన్నారు.

మహిళల ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలే

సీపీయూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళ ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ, దళిత దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కమిటీ కార్యదర్శి దైద వెంకన్న ఆరోపించారు. బుధవారం జయశంకర్ జిల్లా కేంద్రంలో నేతకాని మహార్షుల సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆడజనసమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కమిటీ కార్యదర్శి దైద వెంకన్న హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలపై లైంగిక వేధింపులు హత్యలు హత్యాచారాలు యాసిడ్ దాడులు పెట్రేగుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చిన స్త్రీలపై జరిగే దారుణ ఘటనలు ఆపకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని మండిపడ్డారు. ఇటీవల వేధింపుల కు, హత్యకు గురైన ప్రజా వైద్యురాలు ప్రీతి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఇటువంటి ఘటనలు జరుగుతుంటే పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆదివాసి దళిత బహుజన స్త్రీలపై హత్యలు హత్యాచారలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, లేదంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పైడిమల్ల మంజుల, గురుకుంట్ల స్వప్న,శ్రావణి,వావిలాల లక్ష్మన్, దారకొండ శంకర్, నరేందర్, గట్టన్న,చందర్, నరేందర్,పిట్టల రాజమౌళి పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కుల అమలుతోనే సముచితస్థానం

బీఎస్పి జిల్లా ఇన్చార్జి బోట్ల కార్తీక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మాణం చేసిన రాజ్యాంగ హక్కుల అమలుతోనే స్త్రీలకు సమాజంలో సముచిత స్థానం లభిస్తుందని బిఎస్పి ములుగు జిల్లా ఇన్చార్జ్ బోట్ల కార్తీక్ అన్నారు. మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు పసలాది ముఖేష్ అధ్యక్షతన పలువురు మహిళా ప్రజా ప్రతినిధులను ఆశ కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ సమాజాభివద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ప్రతి వ్యవస్థలోనూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ సహాయంతో అన్ని రంగాల్లో మహిళలు పోటీపడి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు అనంతరం ఎంపీటీసీ చాపల ఉమాదేవితో పాటు పలువురు మహిళలను శాలువాలు బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోకిల అజయ్ కుమార్ వార్డు సభ్యులు పీరీల శ్రీను ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన గాదెపాక ప్రశాంత్ ఇటీవలే మతి చెందడంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యవసర సరుకులను అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చిదురాల శ్రీనివాస్ సహకారంతో బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశామని ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, పాలకుర్తి ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ ఎడవెల్లి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

గద్దెల చెంతకు సడాలమ్మ లక్ష్మీదేవర

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట(లక్ష్మీనర్సాపురం) శ్రీనాగులమ్మ మహా జాతర రెండో రోజు సడాలమ్మ, లక్ష్మీ దేవరలను ఆదివాసీ పూజారులు, వడ్డెలు గద్దెలకు చేర్చారు. జిల్లాలోని గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం నుండి లక్ష్మీదేవరను పూజారులు బొంతల సాగర్, నాయుడు, పోశాలుల ఆధ్వర్యంలో శ్రీనాగులమ్మ ఆలయానికి ఆదివాసీ గిరిజన సాంప్రదాయాలతో డోలు వాయిద్యాల నడుమ తీసుకొచ్చారు. సడాలమ్మ పూజారులు యెర్రెట్టల గుట్ట నుండి కన్నాయిగూడెం శ్రీ నాగులమ్మకు చెందిన జెండాలతో ఎదుర్కోలు పలికి ఆలయ ప్రాంగణంలోని సడాలమ్మ గద్దె మీద ప్రతిష్టించారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకష్ణస్వామీజీ, ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్, పూజారులు బాడిశ నవీన్, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపారావు, ఇర్ప నాగలక్ష్మీ, వడ్డేలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కట్టం సమ్మక్క, ముయబోయిన శివ, కుర్సం నరేష్, కారం రాజేష్, సోడి శివనాగేశ్వరి, చౌలం భవాని, కుర్సం హేమలత, కారం రమాదేవి, మడకం సుప్రజ పేరాంటాల్లు కుర్సం సీతక్క, కొర్స సమ్మక్క, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పిఈటి రాజ్యలక్ష్మికి కలెక్టర్ సత్కారం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో ఏఐసిఎస్ -2022-23 చెస్ టోర్నమెంట్స్ జిల్లాస్థాయిలో గెలిచి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో పాల్గొని నేషనల్స్ కు వెళ్లడానికి అర్హత సాధించిన వాజేడు జడ్పిహెచ్ఎస్ పీఈటి తెల్లం రాజ్యలక్ష్మిని బుధవారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య శాలువాతో సత్కరించారు. దేశస్థాయిలో కూడా మంచి ప్రతిభ చూపించి విజయాన్ని సాధించాలని, అభినందించినారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా యువజన క్రీడా అధికారి పివిఆర్ చారి, వాలీబాల్ కోచ్ సంపత్, రాంబాబు పాల్గొన్నారు.

మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మేదరి(మహేంద్ర) సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి మండల మేదరి సంఘం అధ్యక్షులు గైని చంద్రశేఖర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు బూర పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం, గర్వంగా ఉందన్నారు. అనంతరం పృద్వి మాట్లాడుతూ మహిళ తలుచుకుంటే ఏదైనా సాధిస్తుందని అన్నారు. అనంతరం మహిళలంతా కలిసి కేకును కట్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాయలింగు, జిల్లా యువజన సంఘం నాయకులు ఏ కుల సాగర్, మండల ప్రధాన కార్యదర్శి మసున సంపత్, కోశాధికారి పట్వారి శేఖర్ బాబు, మహిళలు పెద్ది సుమలత, గైని లత, మసన జయ, పిల్లి ధనలక్ష్మి, ఒలిపిరెడ్డి అరుణ, సరిత పాల్గొన్నారు.

గండ్ర దంపతుల హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హయాంలోనే గ్రామంలో అభివద్ధి పనులు జరిగాయని సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పులలో రూ.20లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే గండ్ర సహకారంతో గ్రామంలో పల్లె ప్రకతి వనం, డంపింగ్‌యార్డ్, స్మశాన వాటిక, గ్రామ నర్సరీ నిర్మాణాలు చేపట్టడమే కాక, సీసీ రోడ్లు, సైడ్‌కాలువలను నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ అట్ల తిరు పతి,సామల మధుసూదన్, తోట కుమారస్వామి, వార్డు సభ్యులు గుర్రం సుధాకర్, మామిడి భద్రయ్య, నాయ కులు వెంకన్న, తిరుపతి, ఆదిరెడ్డి, రవిపాల్ రెడ్డి, భాస్కర్, విజయ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ

7

మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ

గురువారం 09 మార్చి 2023





భద్రకాళినీ సందర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్లు ఇలవేల్పు ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఈవో శేషు భారతి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భద్రకాళి అమ్మవారికి పూజలు నిర్వహించిన మంత్రి ఆలయ మండపంలో పురోహితులు మహాఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు ప్రసాదాన్ని అందజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయప్రధాన పూజారులు భద్రకాళి శేషు మంత్రితో పాటు ఈవో శేషు భారతి, ఆలయంలో పనిచేసే మహిళ ఉద్యోగులకు సన్మానం నిర్వహించారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాజీపేట



లారీ ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన కాజీపేట బాపూజీ నగర్ ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. కాజీపేట సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన నేరెళ్ల సాంబయ్య (52) గత కొద్ది రోజులుగా కాజీపేట రైల్వేక్వార్టర్స్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి ఇంట్లో పాలు కిరణం సామాగ్రి అయిపోయినందున తీసుకు రావడానికి బాపూజీ నగర్‌కు వచ్చి తిరిగి గుడిసె వద్దకు నడుచుకుంటూ వెళుతుండగా కాజీపేట బాపూజీ నగర్ కడిపికొండ క్రాస్‌రోడ్డు వద్ద హైదరాబాద్ వైపు నుండి వస్తున్న లారీ డ్రైవర్ లారీని అజాగ్రత్తగా అతివేగంగా నడుపుకుంటూ వస్తు సాంబయ్యను వెనుక నుండి ఢీకొనడం జరిగింది. ఈ క్రమంలో సాంబయ్యకి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాంబయ్య మృతి చెందాడు. మృతుడి కుమారుడు నేరెళ్ల రాహుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన టీఎన్‌జీవోస్

నవతెలంగాణ-సుబేదారి



శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌ను హనుమకొండ జిల్లా టీఎన్జీవో నాయకులు కలిసి అభినందించారు. బుధవారం హనుమకొండ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు డిప్యూటీ చైర్మన్గా ఎన్నికైన బండా ప్రకాష్ కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్ ,రాము నాయక్ జిల్లా నాయకులు సలీం, సురేష్ ,రాంప్రసాద్ ,లక్ష్మి ప్రసాద్, రాజేష్ కన్నా, కుమారస్వామి, ప్రణయ్, రాజీవ్, అనుప్, పద్మిహమీద్, రమేష్ , రామాంజనేయులు, హరినాథ్, అశోక్, పైడిద్ద రాజు ,అనంతల శ్రీనివాస్ బండ ప్రకాష్‌ను అభినందించిన వారిలో ఉన్నారు.

మరో స్వరాజ్య పోరాటానికి మహిళలు నడుం బిగించాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి జ్యోతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎంతోమంది అమరవీరులు త్యాగాలు చేసి సాధించిన ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడానికి మరో స్వరాజ్య పోరాటానికి మహిళలు నడుం బిగించాలని భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో సుంకరి భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జ్యోతి ముందుగా మహిళా సమైక్య జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనతోనే మహిళల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మహిళలను ఇంటి, వంట పనికే పరిమితం చేస్తూ పురుషులు మాత్రమే అధికులు అనే భావన నేటికీ కొనసాగడం బాధాకరమన్నారు. ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు ప్రభుత్వాలు తగిన విధంగా కషి చేయాలని కోరారు. కండక్టర్ నుండి కలెక్టర్ వరకు, సర్పంచ్ నుండి రాష్ట్రపతి వరకు, భూమి నుండి ఆకాశం వరకు ఎదిగినప్పటికీ సమాజంలో ఏర్పడిన మూఢనమ్మకాలు విశ్వాసాలు సనాతన కుల, మత ఆచారాల మూలంగా మహిళలను వివక్షతతో చూడడంలో మార్పు రావాలని పిలుపునిచ్చారు.

విద్య ఉద్యోగ ఉపాధిరంగాలతో పాటు పరిపా లనలో మహిళా భాగస్వామ్యం పెరగాలని అప్పుడే సమాజ అభివృద్ధి చెందుతుంద ని తెలిపారు. మహిళలపై హింసకు కారణమైన మద్యాన్ని అశ్లీల సాహిత్యాన్ని నిషేధించాలని పాఠశాల స్థాయి నుండి బాలికలకు ఆత్మ రక్షణ పద్ధతులు నేర్పించాలని అన్నారు. మహిళలపై హింసకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రహేళ, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, విక్టోరియా, దివ్య సౌందర్య, సువర్ణ, బాలక్క, విజయలక్ష్మి, రాజేశ్వరి, లలిత, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఆత్మకూర్ /దామెర/పరకాల /నడికుడ

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమైందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు .బుధవారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆత్మకూరు మండలానికి చెందిన 13 మంది వ్యాధి భాదితులకు గాను సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.6,55,500ల విలువైన చెక్కులను, దామెర మండలానికి చెందిన ఇరువురిలబ్ధిదారులకు రూ.32వేల విలువ గల చెక్కులను, నడికూడ మండలానికి చెందిన 8 మంది వ్యాధి భాదితులకు గాను సీఎం సహాయనిధి ద్వారామంజూరైన రూ.2.05 లక్షల విలువైన చెక్కులను, పరకాల మండలంలోని 25 మంది లబ్ధిదారులకు రూ.10.05 లక్షల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణాప్రాంతానికి ముఖ్యమంత్రి సహాయనిధి అంటే తెలిసేది కాదని అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ని తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.అత్యవసర సమయంలో ప్రవేట్ హాస్పిటల్ లలో చికిత్స తీసుకున్నవారికి ఆర్థికంగా ఆదుకోవడానికి సీఎం సహాయనిధి ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. తెలంగాణలో రైతు బంధు ద్వారా రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. రైతాంగానికి పంట పెట్టుబడితో పాటు మద్దతు ధర అందిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ సుమలత-రజినీకర్, రైతుబంధు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్,ఏఎంసీ చైర్మన్ రాధా రవి యాదవ్,ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ,సర్పంచ్లు ఏన్కతాళ్ళ విజయ అంశాల్ రెడ్డి, మాదాసి అన్నపూర్ణ రాజు, ఎంపీపీ కాగితాల శంకర్ , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, రఘుపతి రెడ్డి, దాడి మల్లయ్య, నడికుడ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, మండల నాయకులు మచ్చ రవీందర్, కరుణాకర్, రావుల రాజిరెడ్డి, సర్పంచులు పాలకుర్తి సదానందం, యూత్ మండల అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభలో జేబుదొంగల చేతివాటం

కార్యకర్తల,నాయకుల జేబులు గుల్ల

నవతెలంగాణ-రాయపర్తి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూర్ లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సభకు భవిష్యత్ తరాల ముఖ్యమంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా రాగా మహిళలు, కార్యకర్తలు, ప్రజలు తండుపతండాలుగా విచ్చేయగా గాలి వచ్చినప్పుడే వడ్లు తూర్పార పట్టాలి అన్నట్లు జేబుదొంగలు కిక్కిరిసిన జనాల నడుమ తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. దాంతో నాయకుల కార్యకర్తల జేబులు గుల్లయ్యాయి. రాయపర్తి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ జేబులో నుండి 35 వేల రూపాయలను కొట్టివేశారు. రవి జేబులోనుండి 5వేల రూపాయలు మరికొంతమంది నాయకుల జేబులోనుంచి డబ్బులు మాయమయ్యాయి. అభిమాన నాయకుడు వస్తున్నాడని సంతోషంతో వచ్చిన నాయకుల సంతోషం నిలవలేదు.

టెక్స్‌టైల్ పార్కుతో ఉపాధి అవకాశాలు మెండు : మంత్రి ఎర్రబెల్లి





కేటీఆర్ కి జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నానని మంత్రి తెలిపారు.

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్లకు కూడా మినీ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు అంగీకరించారని వారి చేతుల మీదుగా త్వరలోనే కొడకండ్ల మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన జరుగుతుంది. కొడకండ్లలో, చుట్టూ ప్రాంతాలకు చేనేత వత్తిపై ఆధారపడిన వందలాది మందికి ఉపాధి దొరుతుందని. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

కేటీఆర్ చొరవతో తొర్రూరు అభివద్ధి.....

కేటీఆర్ చొరవతో రూ.125 కోట్ల రూపాయలతో తొర్రూరును అభివద్ధి చేసుకుంటున్నాం. రూ.36 కోట్లతో 676 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మంచుకుంటున్నాం. ఇంత పెద్ద ఎత్తున పనులతో తొర్రూరును సర్వాంగ సుందరంగా చేసుకుంటున్నాం. తొర్రూరును అభివద్ధి చేసిన ఘనత మన బీఆర్ఎస్ పార్టీది. మన సీఎం కేసీఆర్‌ది. మన మంత్రి యువనేత కేటీఆర్‌ది. ఈ సందర్భంగా మంత్రి

వడ్డీలేని రుణాలు...

మన సీఎం కేసీఆర్, మన మంత్రి కేటీఆర్ మహిళా దినోత్సవం సందర్భంగా ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం గొప్ప కానుక ఇచ్చింది. రాష్ట్రంలోని 4.31 లక్షల మహిళా సంఘాలకు 46.10 లక్షల కుటుంబాలకు ఈ రుణాలు అందుతాయన్నారు. గత 10 ఏళ్ల కంటే ఈ 8 ఏళ్లలో ఎంతో ఎక్కువ రుణాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే. గత ప్రభుత్వాలు 10 ఏళ్ల పాలనలో 21,978 కోట్లు రుణాలు మాత్రమే ఇచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఇప్పటి వరకు వివిధ బ్యాంకుల ద్వారా 66,624 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు రుణాలుగా ఇప్పించడం జరిగింది.సగటున ఒక్కొక్క సంఘానికి రూ. 6,12,425లు బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం ఇప్పటివరకు వడ్డీలేని రుణాలుగా అర్హత కలిగిన 3,85, 082 సంఘాలకు రూ.2,561.77 కోట్లు విడుదల చేసిందని అని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. ఇంత పెద్దఎత్తున నిధులను డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రాష్ట్రం దేశంలో లేదు. దేశంలో ఎక్కడా లేని విధంగా...మన రాష్ట్రంలో కుట్టు శిక్షణ చేపటాము పైలట్ ప్రాజెక్టుగా మన పాలకుర్తి నియోజకవర్గంలో మొదటి విడతగా రూ.5.10 కోట్ల వ్యయంతో 3వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. శిక్షణ పూర్తి చేసుకున్న 500 మందికి కేటీఆర్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు అందుకున్నం. త్వరలోనే ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తారిస్తాం. ఇంకా 10వేల మంది పాలకుర్తి నియోజకవర్గ మహిళలకు శిక్షణ ఇస్తాం. ఈ శిక్షణ తర్వాత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను. నన్ను గెలిపించిన మీ రుణం తీర్చుకుంటాను అని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఇక్కడకు వచ్చిన మహిళలు ఒకసారి ఆలోచన చేసుకోవాలే ఇళ్లకు పోయి. మీఇంట్లో ఉన్న వాళ్ళతో కూడా చర్చించాలె. ఇంత గొప్ప ప్రభుత్వాన్ని, సీఎంని మీరు చూశారా? నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎందరో సీఎంలను, ప్రభుత్వాలను చూశాను కానీ సీఎం కేసీఆర్ వంటి సీఎంను చూడలే... మంత్రి కేటీఆర్‌లాంటి గొప్ప మనిషిని చూడలేదు అందుకే మనమంతా సీఎం కేసీఆర్ కుటుంబానికి, మంత్రికేటీఆర్‌కి అండగా ఉండాలి అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు పసునూరి దయాకర్, మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కెళ్ళపల్లి రవిందర్‌రావు, ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, శంకర్ నాయక్, నన్నపనేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వాసుదేవరెడ్డి, నాగూర్ల వెంకన్న, సతీశ్ రెడ్డి, జెడ్పీచైర్మన్లు పాగాల సంపత్ రెడ్డి, సుధీర్ కుమార్, పీఆర్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి, కలెక్టర్ శశాంక, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

ఓరుగల్లు పోరుగల్లు : జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి









నవతెలంగాణ-వరంగల్

ఓరుగల్లు పోరుగల్లు కాకతీయులు ఏలిన గడ్డ వరంగల్ జిల్లా అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఏనుగల్లు కు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రావడం చాలా ఆనందంగా ఉంద"ని అన్నారు. సభాస్థలికి మహిళలందరూ భారీ సంఖ్యలో మహిళలు వచ్చారని,మొదటగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ప్రతిమ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు హరిణి మాటలు చాలా ఆనందంగా ఉన్నాయని చెప్పారు. ఏనుగల్లులో మూడు రోజులు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లో నిర్వహించడం పట్ల ప్రతిమ ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతి మంగళవారం స్క్రీనింగ్ టెస్టులు చేయడానికి

మహిళలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని అన్నారు. పల్లె పట్టణ ప్రభుత్వ దవఖానాలను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. వారి వెంట ప్రజలు అందరూ ఉండాలి అని అన్నారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ ఘనంగా జరుపుకుంటున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఇప్పుడు చాలా సంతోషంగా గర్వంగా ఉంది చాలా చక్కటి కార్యం క్రమం చేసినందుకు ప్రతిమఫౌండేషన్‌కు నమస్కారం తెలియజేశారు. ఆరోగ్య ప్రొఫైల్ ప్రతి మహిళకు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేసేది తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు. ప్రతిమ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ పేద బడుగు బలహీన వర్గాలకు సేవలు చేయడానికి ముందుకు వచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ముందుండి బోయినపల్లి వినోద్ కుమార్ నడిపించారని గుర్తు చేశారు. సొంత జిల్లాకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆరెపల్లి దగ్గర క్యాన్సర్ ప్రతిమ ఆసుపత్రిని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు సేవలందించడం అందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నారాయణరావు, భాస్కర్ సహాయంతో చాలా కార్యక్రమాలు చాలా చేశామని అన్నారు. 40 ఏళ్ల క్రింద నుండే గ్రామ ప్రజలకు మేమంటే చాలా ప్రేమ గౌరవం ఉంటుందని అన్నారు ఎవరికి ఏ సహాయం కావాలన్నా మాకు తెలిపితే వారికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరిం చుకొని మా స్వగ్రామం అయిన ఏనుగల్లుకు మంత్రి కేటీఆర్ వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. పదిహేనేళ్ల నుండి వివిధ ప్రాంతాలలో సేవలు అందజేస్తున్నామని, చిన్నప్పుడుతండాలలో తిరిగేదని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్లో ఇతర దేశాల్లో వెళ్లిన అప్పటికి ఊరు ఏనుగల్లు వరంగల్ జిల్లాలో ఉంటదని చెప్పుకుంటామని అన్నారు. ప్రతి వ్యక్తి సమాజంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

కట్టుదిట్టమైన పోలీస్ భద్రతా చర్యలు .....

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఎనుగల్లులోని నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహాసభకు విచ్చేసిన మంత్రి కేటీ ఆర్ కు వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కేవీ రంగనాథ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అడుగడుగునా పోలీసులను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భారీ బందోబస్తు చర్యలను చేపట్టారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన కెటిఆర్ చతురొక్తులు ప్రతిమ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు బోయినపల్లి హరిణి మాటలు వినిన కెటిఆర్ బోయినపల్లి, ఎర్రబెల్లి, ఆరూరి ముగ్గురు డేంజర్ జోన్ లో ఉన్నరని

ఏనుగల్లు గ్రామానికి ఎర్రబెల్లి ఏమిచ్చినవ్ అని కెటిఅర్ అడుగగా అత్తనిచ్చిన అక్కనిచ్చిన అనిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నాడని కేటి అర్ చెప్పగానే కార్యకర్తల్లో అభిమానుల్లో ఆనందంతో కేరింతలు, ఈలలు కొట్టారు. సమంత ఆనందంతో ఆనందం రేకెత్తించింది. మంచోడు మీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను కాపాడుకోండి అని మంత్రి కేటీఆర్ కార్యకర్తలకు అందరికీ చెప్పాడు. కేటీఆర్ మాట్లాడిన అనంతరం మహిళలు చీరలు తీసుకొని ఆనందంతో తమ ఇళ్లకు వెళ్లారు.

వెల కట్టలేనిది మహిళ శ్రమ : విశ్లేషకురాలు దేవి





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఐద్వా, సిఐటియు, టీజీఎస్, ఎస్ఎఫ్ఐ, ఏఐకేఎస్, డివైఎఫ్ఐ టిఎంకెఎంకెఎస్. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ రాంనగర్లోని కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిపించారు. ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా కన్వీనర్ రజిత అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా సామాజిక విశ్లేషకురాలు శ్రీమతి పి.దేవి పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఇంటి నుండి మొదలుకొని శాస్త్రవేత్తలవరకు ప్రతీ రంగంలో కూడా పురుషునికి సమానంగా పనిచేస్తుందని అన్నారు. స్త్రీ సేవలకు ఇంటిలోనూ, బయట ఎక్కడ కూడా తన కష్టానికి విలువ కట్టలేమని కొనియా డారు.

మహిళలకు చట్టపరంగా 33శాతం రిజర్వేషన్ అని నామమాత్రంగా చెప్పడం తప్ప అమలుపరచడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల నిస్పక్షపాతంగా వ్యవహరిస్తుందన్నారు. పుట్టిన పిల్లల నుండివృద్ధురాలి వరకు కూడా రక్షణ కరువైందన్నారు. నిత్యావసర సరుకులు, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం వలన స్త్రీలకు ఆర్థిక భారం వేసారన్నారు. ప్రభుత్వము వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. టెక్నాలజీ ఎంత వచ్చినంత మాత్రన మహిళలను తక్కువగా చూస్తు, మనుస్మృతి ఆచరణలను ముందుకు తెస్తూ మహిళను బానిసగా చూస్తున్నాయన్నారు. ఐద్వా కార్యదర్శి దీప మాట్లాడుతూ ఆడ, మగ అనే లింగ వివక్షత ఉండొద్దన్నారు. ఆదిమ కాలం నుంచి మహిళలు వేటకెళ్తూ పిల్లల పురుషులతో సమానంగా ఏ పనైనా చేసేవారు. అదే క్రమంలో వ్యవసాయాన్ని, వస్త్రాల అల్లికను కూడా ఒక మహిళనే కనుక్కున్నారన్నారు. పురుషాధిక్య సమాజం వచ్చినప్పటి నుండి మహిళను బానిసగా చూడటం సరికాదన్నారు. టెక్నాలజీ ఎంత వచ్చినా అన్ని రంగాల్లో మహిళలకు భద్రత లేదన్నారు. అంతర్జాతీలు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకు స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజం మార్పు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు మిగ్రీన్ సుల్తానా, ఐద్వా పిల్లల అధ్యక్షురాలు ఆర్ జయశ్రీ, ప్రజాసంఘాల జిల్లా నాయకులు శ్వేత, రాధ, ఉమ, రమ, అమ్మా, స్వరూప, లోకిణి, సుమ, నవనీత, తార, అరుణ, రమ్య, శ్రావణి పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో...

ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు వరంగల్ కార్యాలయంలో ఉమెన్ వర్కింగ్ సబ్ కమిటీ ఐసీఈయూ వరంగల్ డివిజన్ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సెమినార్ ఏర్పాటు చేయగా ముఖ్యవక్తగా విచ్చేసిన ప్రముఖ సామాజిక విశ్లేషకురాలు పి.దేవి మహిళ పురోగతి కర్తవ్యాలు అనే అంశంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. అలాగే ఈ సెమినార్ కు ఆతిథ్యం ఇచ్చిన ఐ సి ఈ యూ వరంగల్ డివిజన్ ఉమెన్ వర్కింగ్ సబ్ కమిటీ కన్వీనర్ శ్రీమతి సిహెచ్ మాధవి, ఐసీఈయు అధ్యక్షురాలు శ్రీమతి వీ కళ్యాణి మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ప్రభాకర్ నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రస్తావిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నటువంటి బాధ్యతలను గుర్తు చేశారు. మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ సెమినార్ లో ఎల్ఐసి క్లాస్ వన్ ఫెడరేషన్ ప్రతినిధి శ్రీమతి యన్ మంజుల మరియు ఐసీఈయూ వరంగల్ డివిజన్ ప్రతినిధులు, శ్రీ సాదత్ అలీ, శ్రీ నాగభూషణం, శ్రీ ఏ చంద్రశేఖర్, రేష్మ మరియు శ్రీహరి, వరంగల్ పట్టణంలోని బ్రాంచీలకు చెందిన మహిళా ఉద్యోగులు, సిఐటియు ప్రతినిధులు, యుటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడీ ఎక్కువ : గన్నోజు

నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడీ ఎక్కువ అభివద్ధి తక్కువ అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నోజు శ్రీనివాస చారి విమర్శించారు. బుధవారం మండలంలోని అక్కంపేట గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతివాడ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసచారి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బినామీలతో గుట్టలను, ప్రభుత్వ భూములనుకబ్జా చేస్తూ దాడులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నదెవరో ప్రజలకు తెలుసునని అన్నారు.ముఖ్యమంత్రి గారాల తనయ కవితక్కకు లిక్కర్ పై ఉన్న ప్రేమ,పట్టింపు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు,వేధింపులపై లేదని మండిపడ్డారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బినామీ పేర్లతో వేల కోట్లు దోచుకుని దేశంలోనే తెలంగాణ పరువు తీసిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పరకాలలో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం, సీనియర్ నాయకులు రేగుల సదానందం, కంచరకట్ల విజయ పాల్ రెడ్డి, ఎక్కలదేవి రమేష్, ఎలుక సమ్మయ్యసిద్ధోజు రాజమౌళి,జనగాం బిక్షపతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదానాన్ని మంచిన దానం మరొకటి లేదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

అన్నదానాన్ని మించిన దానం మరోటి లేదని 66వ డివిజన్ కార్పొరేటర్ గురు మూర్తి శివకుమార్ అన్నారు. ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విశ్వక్ సేనా సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వక్ సేనా సేవా సమితి ప్రతినిదులు పావుషెట్టి వెంకటేశం, సట్యారి సంతోష్, శీలం పథ్వీరాజ్, కందుకూరి కష్ణ, పావుషెట్టి సాంబయ్య, తోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గంగారం తహశీల్దార్ సస్పెన్షన్

నవతెలంగాణ-కొత్తగూడ

పోడు భూముల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాక విధుల పట్ల అలసత్వం వహించినందుకు గంగారం తహసిల్దార్ సూర్యనారాయణ ను జిల్లా కలెక్టర్ శశాంక సస్పెండ్ చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం గంగారం డిప్యూటీ తహసిల్దార్ ను ఇన్చార్జిగా నియమించినట్లు తెలిసింది.

ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పర్వతగిరి మండలం ఏనుగల్లులో ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత మెగా కాన్సర్ శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు.అనంతరం ప్రతిమ ఫౌండేషన్ మెంబర్ డా. హరిణి ఆధ్వర్యం లో రాష్ట్ర మున్సిపల్,ఐ టి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా మహిళలకు సన్మానం చేశారు. బి.కావేరి,మల్లికాంభ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు బండ రామలీల,కాట్రగడ్డ హిమాని,వద్ధాశ్రమం నిర్వాహకురాలు యాకోభి,జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి,స్థానిక ఎంపీపీ కమల, ఏనుగల్ సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి,తూర్పు తండా సర్పంచ్ విజయ,భట్టు తండా సర్పంచ్ అమ్మి నాయక్, కూచిపూడి నత్య కారిణి అనుషిత రెడ్డి లను మంత్రి కేటీఆర్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేసి వారి ఆర్థికాభవద్ధికి,స్వేచ్ఛ కోసం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ పసునూరి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాష్ట్ర ప్రభుత్వ విప్ వినయ్‌భాస్కర్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్,జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తుల సేవలో వైద్య ఆరోగ్య సిబ్బంది

నవతెలంగాణ-హసన్‌పర్తి

జాతరకు వచ్చే భక్తులకు సేవలు చేసేందుకు హసన్ పర్తి ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. ఈ సందర్భంగా ఎర్రగట్టు వెంకన్న జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతరలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా భక్తులు జాతరలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కందుకూరి సంతోష్, సిబ్బంది శ్రీలక్ష్మి, స్టాఫ్ నర్స్ శాంతి, హెల్త్ అసిస్టెంట్ కవిత, ఆశా తదితరులున్నారు.

విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేజీబీవీ విద్యార్థులు పదిలో మంచి ఫలితాలు సాధించాలని పంచాయతీరాజ్ శాఖ సంఘం అధ్యక్షులు కే.ప్రశాంత అన్నారు. మండలంలోని చింతగట్టు క్యాంపు శివారు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వరంగల్ నిట్ అలుమ్ని అసోసియేషన్ అధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్, పరీక్ష మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ స్వప్న, వరంగల్ నిట్ అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులు చంద్రగిరి శ్రీనివాస్, ప్రకాష్ చారి, జీ. సురేందర్, పీ.విక్రమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభ విజయవంతానికి అనేక అగచాట్లు

నవతెలంగాణ-వరంగల్

సభను విజయవంతం చేసుకోవడం తప్ప సామాన్య ప్రజల కష్టాలు ఎరుగకపాయె.. తాటాకు ప్రసంగాలు చే యడమే తప్ప ప్రజల ప్రయాణానికి అనుకూలించకపాయె.. జన సమీకరణ తప్ప జనాలపాయె ఇలాచెప్పుకుంటూ పోతే కర్ణుడి చావుకు అనేక కారణాలు ఉన్నట్లు కేటీఆర్ సభ చేయ డం వెనుక అనేక అగచాట్లు ఉన్నాయి. మహిళా అంతర్జాతీ య దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొర్రూరు పట్టణంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేసి సభలో పాల్గొన్నారు. అయితే మన సందర్భాల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలకు జనాలు అధిక సంఖ్యలో తరలినప్పటికీ సభ ప్రాంగణంలోకి జనాలు రాకుండా మధ్యలోనే నిలిచిపోయిన సందర్భాలు ఉన్నాయి. కనుక మంత్రి ఎర్రబెల్లి ముందు జాగ్రత్త రెండు రోజుల ముందే నియోజకవర్గంలోని ప్రతి ఒక్క మండల కేంద్రంలో సభపై సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

ఫలించిన మంత్రి ఎర్రబెల్లి వ్యూహం

జన సమీకరణకు వీఓల పాట్లు

పార్టీ కార్యకర్తల పాత్ర వహించిన అధికారులు

కేటీఆర్ ప్రయాణంతో గంట పాటు నిలిచిన బస్సులు

మహిళలను తీసుకువచ్చే బాధ్యత పూర్తిగా ఐకేపీ వీఓలపై వెయ్యగా గ్రామాల్లో మహిళలను తరలించడానికి వారు అనేక ఇక్కట్లను ఎదుర్కొన్నారు. వీరికి గ్రామంలోని సర్పంచ్‌లను ముఖ్య కార్యకర్తలను అనుసంధానం చేసి వారికి వాహనాలు, భోజనాలు ఏర్పాటు చేసే బాధ్యత అప్పగించా రు. దాంతో వారు కూడా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇలా వీఓల బాధ వర్ణనాతీతంగా మారింది.

నియోజకవర్గంలోని మండలాల్లోని అధికారుల తీరు చూస్తే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పాత్ర వహించారు. సభ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న అధికారులకు మంత్రి పలు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లోని వీఓలను కార్యకర్తలను సమన్వయం చేయాలని సూచించారు. దాంతో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, పెదవంగర, తొర్రూర్, రాయపర్తి మండలలోని అధికారులు ఒక్కింతకు అసహనానికి గురైనప్పటికీ చేసేది ఏమీ లేక చెప్పినట్టు తల తల ఊపినారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవారధిగా, పార్టీలకు అతీతంగా గౌరవప్రదంగా ఉండవలసిన ప్రభుత్వ అధికారులు పార్టీ కండువా కట్టుకోవడం మినహా పాలకులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు చెప్పిన ప్రతి పనిని చేస్తూ మనస్సాక్షిని చంపుకుంటున్నారు. చివరికి బహిరంగ సభలకు కూడా జనాన్ని తరలించడానికి కార్యకర్తల మాదిరిగా పని చేయడం ఇప్పటివరకు ఎప్పుడు జరగలేదని సీనియర్ అధికారులు బాహటంగా చర్చించుకుంటున్నారు.

రాజకీయ నాయకుల ప్రయాణాల కారణంగా గతంలో అనేకమార్లు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన ఘటనలు కోకొల్లులుగా వెలుగు చూశాయి. అలాగే తొర్రూర్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న కేటీఆర్ సభను ముగించుకొని బయటకు వచ్చేసరికి సాయంత్రం 4: 40 నిమిషాలు కాగా కార్యకర్తల ఫోటోలకు ఫోజులు ఇస్తూ రోడ్డు మార్గంగా అక్కడి నుండి వెళ్లేసరికి సుమారు గంట సమయం పట్టింది. దాంతో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారికి ఇరు వైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అదే సమయంలో స్కూలు, కాలేజీల నుండి విద్యార్థులు గ్రామాలకు తిరిగి ప్రయాణమై బస్టాండుకు రాగా బస్సులు లేక ఉన్న బస్సులు బయటికి రాకుండా నిలిచిపోవడంతో విద్యార్థులు ఆవేదన గురయ్యారు. దూర ప్రయాణాలకు వెళ్లే ప్రజలు సైతం ఇబ్బంది పడుతూ ప్రభుత్వ తీరు పట్ల వ్యతిరేకత వ్యక్తం చేశారు.

ప్రజలకు సౌకర్యాలు కల్పించవలసిన నాయకులు వారి విస్తత ప్రచారం కోసం ఇలా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని వాక్యానించారు. ఇలా చెప్పుకుంటూ పోతే సభ విజయ వెనుక అనేక మౌన రోదనలు, పడిగావు కాచిన కాళ్లు, చెమ్మగిల్లిన కండ్లు, అర్ధాగలితో అలమటించిన తనులు అనేకం ఉన్నాయి. దీని ప్రజా పాలన అంటారా.. రాచరికపు పాలన అంటారా తెలియకోపవడం కొస మెరుపు

మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి : చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఈ సష్టికి మూలం శ్రీ జాతీయ అని సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆ దేశాల మేరకు వర్ధన్నపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోడిసెల రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ అంగోత్ అరుణ పాల్గొని మునిసిపాలిటీ లో పనిచేసే మహిళా పారిశుద్ధ్య కార్మికులను,సిబ్బందిని,ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్ లు, ఏఎన్ఎంలను శాలువతో సత్కరించడం జరిగింది. సంక్రాంతి సంబరాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రదానోత్సవం చేశారు. మహిళల సాధికారత , వారు సాధించిన విజయాలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలెందర్



రెడ్డి , కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, కొండేటి అనిత, బానోత్ అనిత, పాలకుర్తి సుజాత, కోదాటి పద్మ, పూజారి సుజాత, తుమ్మల రవీందర్, మంచాల రామకష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ మార్తా సారంగపాణి,ఆత్మ డైరెక్టర్ పాక సుజాత , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్ట పగలే సినీఫక్కీలో వరుస దొంగతనాలు

పట్టించుకోని పోలీసులు -ఆందోళన చెందుతున్న ప్రజలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని చెరువుకొమ్ము తండాకు చెందిన ధారావత్ సునీత తాను కట్టుకుంటున్న కొత్త ఇంటికి సంబంధించి దర్వాజా కోసమని రూ.1లక్ష 30 వేల రూపాయలను ఒక కవర్లో పెట్టుకొని వచ్చి, పర్వతగిరి సెంటర్లోని పండ్ల బండి వద్ద పండ్లు తీసుకుందామని, పండ్ల రేటును అడిగి తెలుసుకుంది. ఈ క్రమంలో పండ్ల రేటు ఎక్కువగా ఉన్నాయని, ఆ డబ్బుల కవర్లు పండ్ల బండి దగ్గర పెట్టి, ఆ షాప్ దగ్గర నుంచీ తను వేరే షాపుకు వెళ్లి జామ పండ్లు తీసుకుంది. తిరిగి వచ్చేసరికి తను పెట్టిన డబ్బుల కవర్‌ను చూస్తే కనబడకపోవడంతో కన్నీరు మున్నీరైంది.దీంతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు.ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు దష్టి సారించి పూర్తిస్థాయిలో నిఘా వర్గాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాజకీయ ఆధిపత్య వేధికగా కొమ్మాల లక్ష్మీనర్సింహా బ్రహ్మోత్సవాలు

నర్సంపేట-వరంగల్ రోడ్డులో గంటల తరబడి స్థంభించిన రాకపోకలు

నవతెలంగాణ-నర్సంపేట

కొమ్మాల లక్ష్మినర్సింహా బ్రహ్మోత్సవాలు మరోకసారి రాజకీయ ఆధిపత్య వేదికగా నిలిచాయి..జాతరలో ప్రభ బండ్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షిణీయంగా సంతరించుకొంది. ప్రతి యేటా పార్టీ ఆధిపత్యం ప్రదర్శించుకుంటున్న క్రమంలో రాజకీయ ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. సాధారణ సందర్శకులకు తీవ్ర ఆటాకాలు ఎదురైయ్యేవి. శాంతి భద్రత సమస్యలను, ట్రాఫిక్‌ను నియంత్రించడానికి పోలీసు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి పలు ఆంక్షలు విధించేవారు. ఈ సారి తొలత ప్రభ బండ్ల నిషేదం ప్రకటించిన పోలీసులు ఆ తదుపరి మినాహించిట్లు కన్పించింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పెద్ద సంఖ్యలో జాతరలో ప్రభ బండ్ల ప్రదర్శనలు చేశాయి. నర్సంపేట-వరంగల్ రహదారిపై గంటల తరబడి రాకపోకలు స్థంభించాయి. గిర్నిబావి నుంచి ప్రధాన రహదారి వెంట నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటినా తమ ఆధిపత్యం తెలియజేసేందుకు జాతరలో కార్యకర్తల డప్పులు, కోలాటాలాతో నృత్యాలు చేస్తూ ప్రభ బండ్ల ప్రదర్శన కొనసాగించినట్లు కన్పిస్తుంది. గిర్నిబావిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభ బండ్ల ప్రదర్శనను ప్రారంభించారు. తానే కొంత దూరం ట్రాక్టర్ డ్రైవింగ్ చేసి ప్రదర్శనలో పాలుపంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభ బండ్ల ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. స్వల్ప ఉద్రిక్తత నడుమ జాతరలో ప్రభ బండ్ల ప్రదర్శన ప్రత్యేకతను చాటుకొందనే చెప్పాలి. జాతరలో పోలీసుల బందో బస్తు చర్యలను ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్, నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు పర్యవేక్షించారు.






కొమ్మాల జాతరకు పోటెత్తిన భక్తజనం

సరైన వసతులు లేక భక్తుల ఇబ్బందులు

ప్రత్యేక ఆకర్షణగా సీపీఎం ప్రభ బండ్లు

నవతెలంగాణ-సంగెం (గీసుగొండ)



గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామికి జాతర బుధవారం భక్తులతో కిటకిటలాడింది.సరైన వసతులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. జాతర ప్రాంగణంలో దుమ్ము లేచి జాతర అగుపించకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. నీళ్లతో గుట్ట చుట్టూ ఉన్న రోడ్లను తడిపి దుమ్ము లేవకుండా చేసే చర్యలు చేపట్టలేదు.దాంతో రోడ్లన్నీ దుమ్ముతో నిండిపోయాయి. మంచినీటి సౌకర్యాలు సైతం ఏర్పాటు లేక జాతరలో మంచినీటి కొరత ఏర్పడింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ భక్తజనం అధికం కావడంతో కట్టడి చేయలేకపోయారు.

రాజకీయ ఆధిపత్య పోరులో ప్రభబండ్లు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొమ్మాల జాతర రాజకీయ ప్రభ బండ్లతో ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. సిపిఐ(ఎం), ఎంసిపిఐ,బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు సంబంధించిన ప్రభ బండ్లు జాతరలో ఈ సంవత్సరం అనుమతులతో గుట్ట చుట్టూ తిరిగాయి. పోలీసులు ప్రభ బండ్లను నిషేధిస్తున్నామని చెప్తూనే, మరోపక్క వాటికి అనుమతి ఇవ్వడం గమనార్హం.



జాతరలో ఆకట్టుకున్న సీపీఎం ప్రభ బండ్లు

జాతరలో సంగెం,గీసుకొండ మండలాల నుండి వచ్చిన సిపిఎం ప్రభ బండ్లు అందరినీ ఆకర్షించాయి.ఎర్రజెండా రెపరెపలతో జాతరలో ఆకర్షణీయంగా నిలిచాయి. చాలా కాలం తర్వాత భక్తులు సిపిఎం ఎర్రజెండా ప్రభ బండ్లను ఆకర్షణీయంగా తిలకించారు.

పోలీసుల వేధింపులే వంశీ ఆత్మహత్యకు కారణం

న్యాయం చేయాలని పోస్టుమార్టం ముందు బంధువుల ధర్నా..

నవతెలంగాణ-మట్టెవాడ

ఎటువంటి నేర చరిత్ర లేనప్పటికీ వంశీపై దొంగతనం నేరం ఆరోపించి పోలీసులు మానసికంగా వేధించడం వల్లనే పోలం వంశీ (26) ఆత్మహత్య చేసుకున్నాడని నమ్ముకున్న అమ్మను పెళ్లికాని చెల్లెలు రోడ్డుమీద పడేలా గీసుకొండ పోలీసులు చేశారని ఆరోపిస్తూ సోమవారం గీసుకొండ పోలీస్ స్టేషన్లో కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన వంశీ బంధువులు ఆరోపిస్తూ బుధవారం పోస్టుమార్టం ముందు పెద్ద ఎత్తున ధర్నా ‹ర్వహించారు. పోలీసులకు వ్యతిరేకంగా చ‹పోయిన వంశీ బంధువులు, స్వగ్రామా‹కి చెందిన ఊరి జనం ‹రసనను తెలియజేస్తూ పోలీస్ కమిషనర్ రంగనాథ్ గారికి తమ బాధను విన్నవించుకొ‹ న్యాయం జరిగేలా చూడాల‹ కోరుతామ‹ అన్నారు.

దొంగతనం కేసులో అనుమాతుడిగా విచారణ

గీసుకొండ మండలం శాయంపేట గ్రామంలో తన అమ్మమ్మ ఊరు దగ్గర ఉంటు న్న పోలా వంశీ బీటెక్ పూర్తి చేసి తల్లి పోల రాదా, పెళ్లి కానీ చెల్లెలి బాగోగులు చూసుకుంటూ క‹టుంబ్నా పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో పక్క ఇంట్లో ఉండే ఆవుల కుమార్ 5 తులాల బంగారం పోయిందని పోలీసులకు ఫిర్యాదు ఇచ్చి అనుమాని తుడిగా వంశీ పేరు చెప్పడు ఆ కోణంలో విచారణ కోసం పోలీసులు రాత్రి వేళల్లో పలుమార్లు పోలీస్ స్టేషనుకు పిలిపించి విచారణ పేరుతో నేరం ఒప్పుకోవాలని ఒత్తిడి చేయడంతో చేయని నేరం తనపై వేస్తున్నారని తట్టుకోలేక వంశీ పురుగుల మం దు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఐదు నెలల క్రితం భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పోల రాధా క‹టుంబానికి ఒక్కగానొక్క కొడుకు వంశీ అన్నీతానే అయి చూసుకుంటున్న క్రమంలో ఉన్న దిక్కు కోల్పోయిన ఆమె కొడుకుశవం ఉన్న పోస్టుమార్టం వద్ద కూర్చొని బోరున విలపించడం చూపరులను కన్నీరు పెట్టిచ్చింది.